# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 15, ఆగస్టు 2025 | 16 పేజీలు




## స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

8వ పేజీలో...

ఎంతో ప్రతిష్టాత్మకంగా మూడు జిల్లాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో అడుగడుగునా డొల్ల తనమే కనిపిస్తుంది.పనులు జరిగే సమయంలోనే పర్యవేక్షణ చేసి నిబంధనల ప్రకారం పనులు జరిపించి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.అధికారుల పర్యవేక్షణ లోపం,గుత్తేదారుడు ఇష్టారాజ్యంగా పనులు చేయటం వలన కాలువ కట్టలు కూలిపోతున్నాయి.నాసిరకపు నాణ్యత లేని నిర్మాణాలు స్పష్టంగా దర్శనమిస్తున్నాయి.కాలువ కట్టలే కాదు,కాలువ వెమ్మటి వారు పోసిన సిమెంటు రోడ్ల కింద మట్టి సుమారు రెండు మీటర్ల దాకా కొట్టుకు పోయింది.

అశ్వాపురం,ప్రభాతవార్త





జలపాతాలు కావు,దరి కూలటానికి మార్గాలు



నీళ్ల నిలిచి కట్టకు ఏర్పడుతున్న బుంగలు

# కాలువ పొడవునా..
# డొల్లతనమే

### కూలిపోతున్న కాలువ కట్టలు
### నాణ్యతే లేని నిర్మాణాలు
### పర్యవేక్షణ లేని అధికారులు
### కాలువపై నిర్మించిన బ్రిడ్జిలపై ప్రజల అవస్థలు
### జలపాతాలు కావు.. అవి దరి కూలటానికిచిహ్నాలు



కూలిన కాలువ కట్ట,5.6 కి మీ వద్ద

ఈ కాలువ వెమ్మటి తవ్విన మట్టి గుట్టలుగా పోసి వుండటం తో వర్షం వచ్చినప్పుడు ఆ నీటిని డ్రైనేజీ ద్వారా పక్కకు మళ్ళించక పోవటంతో నీళ్ల సిమెంటు రోడ్డు మీదుగా కాలువ కట్టల మీద పారుతూ దరి కోతకు గురై కూలిపోతుంది. అంతే కాకుండా దరి ఎత్తు ఎక్కువ ఉన్న దగ్గర నీరు నిలిచి పెద్ద పెద్ద బుంగలు పడి దరి కోతకు

2 లో..



2 లో..

# వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా..
# పటిష్ట చర్యలు

**మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు**

**వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల**

**భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తల పై వీడియో కాన్ఫరెన్స్**

ఖమ్మం,బ్యూరో ఆగస్టు 14, ప్రభాతవార్త

వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు

**స్వైరవిహారం చేస్తున్న ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు**

**మమ్ముల్ని దోచుకుంటున్నారంటున్న లారీ డ్రైవర్లు**

**విద్యా, వైద్యం దూరం చేసే ర్యాంపులు వద్దంటున్న గ్రామస్తులు**



2 లో..

# ఇసుక ర్యాంపులపై తిరుగుబాటు


స్వాతంత్ర్య దినోత్సవ మరియు వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా హార్థిక

శుభాకాంక్షలు

తెలంగాణా అటవీ శాఖ

అన్నపురెడ్డిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

## కాలువ పొడుగునా డొల్లతనమే

(మొదటి పేజీ తరువాయి..)

గురి అవుతుంది. ఈ కాలువ కట్ట వెమ్మడి 5.5 కి మీ వద్ద కట్ట కూలి కాలువలో పడిపోయింది. పక్కన పోసిన సీసీ రోడ్డు కింద కూడా మట్టి అయిదు అడుగుల మేర కూలిపోయింది. ఇది ఇలాగే ఉంటే రేపో మాపో రోడ్డు కూడా కూలిపోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా పై వాటర్ కాలువలోనికి ఒక పక్కా డ్రైనేజీ సిస్టమ్ ద్వారా మళ్లిస్తే కట్ట కూలకుండా ఉండే అవకాశం ఉంది. లేకపోతే భవిష్యత్తులో పెను ప్రమాదం తప్పదు. ఇప్పటికే కొన్నిచోట్ల ఇంకా కట్ట కూలే అవకాశం కనిపిస్తుంది. 0.1 కి మీ వద్ద హెవీ వాటర్ ప్లాంట్ వేస్ట్ వాటర్ ద్వారా పారే బూడిద వాగు బ్లాకులు కూడా గ్రౌండ్ లో డామేజ్ అయింది. 365 రోజులు పారే బూడిద వాగు నీళ్ళ ఇప్పటికే బ్లాకులు లీకై కాలువలో కలుస్తున్నారు. ఈ ప్రమాదం పెద్దదైతే ఈ నీళ్లను ఎటు మళ్లిస్తారు అన్న సందేహము లేకపోలేదు. ఎలా నిర్మించారో, ఏ అధికారి పర్యవేక్షణ చేశారో ఏ గుత్తేదారు కట్టారో కానీ ఇది పూర్తిగా డ్యామేజీ కాకముందే మరమత్తులు చేస్తే మరమత్తులు చేస్తే నష్టం వాటిల్లదు.

### డిజైనింగ్ లోపాలు

సీతారామ కాలువ ప్రక్కన ఉన్న చింతిర్యాల, సంద్రలబోడు, అమ్మెర్ల గ్రామాలకు రాకపోకలు కొనసాగించటానికి బ్రిడ్జిలు నిర్మించారు. గ్రామాల ప్రజలు రాక పోకలు కొనసాగించాలంటే ఈ బ్రిడ్జిలే మార్గాలు. ఈ బ్రిడ్జి లు తక్కువ ఎత్తులో నిర్మించటం, అవి పూర్తిగా సైడ్ వాల్స్ కట్టటం వలన వర్షాలు పడినప్పుడు మట్టి దిబ్బలు మీద నుండి వచ్చే నీటితో బ్రిడ్జిలపై రెండు అడుగుల మేర నీళ్లు నిలబడి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలప్పుడు అత్యవసర సేవలందించేందుకు వచ్చే 108 కూడా సమయానికి అందుబాటులో రాలేకుండా ఈ బ్రిడ్జిలపై నీళ్లు నిలుస్తున్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ బ్రిడ్జి సైడ్ వాల్స్ ఇప్పుడున్న హోల్స్ చాలా చిన్నవిగా ఉన్నాయని అవి మట్టితో పూడి పోతున్నాయని రంధ్రాలు పెద్దవిగా పెట్టి నీళ్ల నిలువ కుండా చూడాలని గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే, గుత్తేదారు పై చర్యలు తీసుకొని కొన్ని కొన్ని జాగ్రత్తలు చేయకపోతే, భవిష్యత్తులో పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, కాలువ కట్టలు కూడా తెగిపోయే ప్రమాదాలు అక్కడక్కడా ఉన్నాయని, జీరో పాయింట్ వద్ద నుండి పంపు హౌస్ వరకు అక్కడక్కడ సీసీ రోడ్డుకు కూడా ప్రమాదం పొంచివుందని, ఉన్నత అధికారులు కూడా ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించాలని, లేనిచో వేల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టు నీళ్లు 10 కిలోమీటర్లు కూడా వెళ్లవని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అక్రమార్గనకు రాజమార్గాలు కంచె చేను మేస్తుందా.. ఈ దందాలు ఎవరు కనుసన్నల్లో జరుగుతున్నాయి ,చేస్తున్నదెవరు అనేది తెలాల్సి ఉంది.

## వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సీఎస్ కే. రామకృష్ణారావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. రోడ్ డ్యామేజ్, క్యాజ్ వే ల డ్యామేజ్, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ల డ్యామేజ్ ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. వైద్యపరంగా అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, సెలవుల్లో ఉన్న వారిని రీకాల్ చేయాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలకు ఒక ప్రిన్సిపల్ కార్యదర్శి స్థాయి అధికారిని నియమించి, పర్యవేక్షణ చేస్తున్నట్లు అన్నారు. ఎక్కడ అనుకోని సంఘటనలు జరిగిన ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలను ప్రాపర్ గా వినియోగించాలన్నారు. వచ్చే వరద పరిస్థితి ముందుగా తెలుసుకుంటే, నష్ట నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితి నైనా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా ఉందని తెలిపారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆపై ఉన్నతాధికారులకు పంపితే త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని మంత్రి అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు సమస్యలు లేవని, ఆకేరు, మున్నేరు, పాలేరు, వైరా, లంకాసాగర్ లు నిలకడగా ఉన్నాయని, ప్రమాదకర స్థితిలో లేవని అన్నారు. పొరుగున ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో వర్షపాతాన్ని బట్టి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించామన్నారు. రేపు, ఎల్లుండి వాతావరణ ప్రభావాన్ని బట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. కల్వర్టు లు, క్యాజ్ వేల దగ్గర ప్రజలు దాటకుండా చూడాలని, చెరువులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి అన్నారు. సిఎస్ కే. రామ కృష్ణారావు మాట్లాడుతూ.. వాతావరణ శాఖ సూచన ప్రకారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాలో ఎన్ని రోడ్లు, క్యాజ్ వే లు బ్లాక్ అయినది నివేదిక సమర్పించాలన్నారు. అందరూ మండల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్ లు, మునిసిపల్ కమిషనర్లు వారి వద్ద అందుబాటులో ఉన్న వరద సహాయక పరికరాల వివరాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ డ్యామేజ్, పవర్ కట్ జరిగిన ప్రదేశాల వివరాలు ఇవ్వాలన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు సర్ ప్లస్ స్థాయిలో ఉండరాదని, గరిష్ఠంగా 85 నుండి 90 శాతం నీరు ఉండేలా చూడాలన్నారు. ఎస్డిఆర్ఎఫ్ మరో టీమ్ జిల్లాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాలు పడిన చోట యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఫీవర్ సర్వే ప్రారంభించాలని, పరీక్షలు ర్యాండం గా చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎం. వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పాలత, వాణిశ్రీ, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా అగ్నిమాపక, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ ర్యాండమైజేషన్ తో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, ఆగస్టు 14, ప్రభాతవార్త

లబ్ధిదారులకు ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి కామేపల్లి మండలం పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లో నిర్మించి చాలా రోజులుగా పెండింగ్ ఉన్న 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేయడం జరిగిందని అన్నారు. నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన ఇండ్ల పట్టాలను త్వరలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని అన్నారు. పింజరమడుగు గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ముచ్చర్ల గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్దిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ సమావేశంలో కామేపల్లి తహసీల్దార్ సుధాకర్, పింజరమడుగు, ముచ్చర్ల డబుల్ బెడ్ రూం లబ్దిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపులపై తిరుగుబాటు

(మొదటి పేజీ తరువాయి..)

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఆగస్టు 14 :

టీజీ ఎండీసీ ఆధ్వర్యంలో గోదావరి పరీవాహక ప్రాంతమైన మణుగూరు మండలంలో ఇసుకర్యాంపుల నిర్వాహణ మూలంగా సమీప గ్రామస్తులు విద్య, వైద్యానికి కూడా నోచుకోలేని పరిస్థితి ఏర్పడింది. మండల పరిధిలోని చినరావిగూడెం గ్రామం వద్ద గోదావరి నుంచి 25లక్షల క్యూబిక్‌మీటర్లకు ర్యాంపులు నిర్వహించుకునేలా అనుమతులు లభించాయి. ఇందులో భాగంగా కోడిముత్తయ్యగుంపు నాగులమ్మ, శ్రీసమ్మక్కసారలమ్మ ఇసుక సొసైటీల పేరిట నడుస్తున్న ఇసుకర్యాంపులపై గ్రామస్తులేకాక ఇసుకలోడింగ్‌కు వస్తున్న లారీ డ్రైవర్లు కూడా ర్యాంపుల నిర్వహణపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ ర్యాంపుల నుంచి ఇసుక రవాణా జరపాలంటే అనంతారం, కమలాపురం, కట్టుమల్లారం, ఉడతనేనిగర్, పూజారిగూడెం మీదుగా ప్రధాన రహదారికి లోడ్‌లారీలు వెళ్లాల్సి ఉంటుంది. కేవలం సింగిల్‌రోడ్డుగా ఉన్న ఈ రహదారి ఇటీవలే బీటీరోడ్డుగా రూపాంతరం చెందినప్పటికీ ఎక్కడా కూడా బీటీరోడ్డు ఆనవాళ్లు లేకుండా ఇసుక లారీల రవాణా మూలంగా ధ్వంసమైపోయింది. గత 20రోజులుగా లారీల స్వైరవిహారంతో హడలెత్తిపోయిన గ్రామస్తులు కమలాపురం వద్ద మంగళవారం సాయంత్రం నుంచి లారీల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. కమలాపురం వద్ద గ్రామస్తులంతా రోడ్డుపై ట్రాక్టర్ ట్రక్కును అడ్డుగా పెట్టి గ్రామసమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ గ్రామం మీదుగా ఒక్క లారీకూడా తిరుగనివ్వమని భీష్మించారు. గడిచిన మూడురోజులుగా కమలాపురం, కట్టుమల్లారంతోపాటు చినరావిగూడెం నుంచి కూడా మానవ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి బడిపిల్లలు బడికి కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అత్యంత దారుణమైన మరోవిషయం ఇక్కడ గమనించాల్సి ఉంది. గిరిజన గ్రామాల నుంచి మణుగూరు పట్టణంలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు రావాల్సి ఉండగా వారి సౌకర్యార్థం స్థానిక ఎమ్మెల్యే చొరవతో గత ఏడాది కాలంగా మణుగూరు ఆర్టీసీ ఓ సర్వీసును ఉదయం, సాయంత్రం వేళల్లో నిర్వహిస్తుంది. ఇసుక లారీల దాటికి ఆ సర్వీసును కూడా రెండు రోజులుగా రద్దుచేశారు. ఇంత దారుణమైన పరిస్థితులను ఎదుర్కొని ఇసుక లారీలకు ఎందుకు అనుమతినివ్వాలని గ్రామస్తులు ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రశ్నిస్తున్నారు. అత్యవసర వైద్యం అందించాలంటే కూడా అంబులెన్స్ రాలేని దౌర్భాగ్యపు స్థితి ఏర్పడింది. విద్య, వైద్యాన్ని దూరంచేసే ఇటువంటి ర్యాంపుల నిర్వహణ ఎట్టిపరిస్థితుల్లో కూడా సాగనివ్వబోమని కమలాపురం గ్రామస్తులు గట్టి నిర్ణయంతో లారీలను తిరుగనివ్వకుండా అడ్డుకున్నారు. రెండురోజులపాటు లోడింగ్ అయిన సుమారు 240లారీలు గోదావరి ఇసుక ర్యాంపు లోడింగ్ పాయింట్ నుంచి కమలాపురం వరకు నిలిచిపోవడంతో డ్రైవర్లు కనీసం తిండి, నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తమ లారీలను గమ్యస్థానాలకు పంపించే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామస్తులను ఒప్పించి రవాణా పునరుద్ధరించాలని రైజింగ్ కాంట్రాక్టర్‌తో పాటు టీజీఎండీసీ అధికారులకు 48గంటల పాటు మొరపెట్టుకున్నా ఒక్కరు కూడా స్పందించలేదని డ్రైవర్లు విలేకరుల ఎదుట తమ ఆవేదన వెలిబుచ్చారు. లోడింగ్ కోసం ఆన్‌లైన్లో బుకింగ్ అయిన సందర్భంలో ర్యాంపు వద్ద పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పిన టీజీఎండీసీ అధికారులే ర్యాంపుల వద్ద దగ్గరుండి మరీ రైజింగ్ కాంట్రాక్టరుతో దోపిడీ చేయిస్తున్నారని డ్రైవర్లు ఆరోపించారు. ఆన్‌లైన్ చెల్లింపులు కాక ర్యాంపు వద్దకు వచ్చేసరికే సీరియల్‌పేరుతో రూ.100, పట్టా పేరుతో రూ.1000, లోడింగ్ ఖర్చుల పేరుతో రూ.2200, కాటా పేరుతో రూ.2500 దౌర్జన్యంగా వసూలుచేస్తున్నారని, ఇవికాక చినరావిగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధి పేరిట రూ.100 వసూలు చేస్తున్నారని డ్రైవర్లు ర్యాంపు నిర్వాహకులపై టీజీఎండీసీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చినరావిగూడెం గ్రామం మణుగూరు మున్సిపాలిటీలో భాగమే తప్ప పంచాయతీగా ఎప్పుడు మారిందో తమకు తెలియదని డ్రైవర్లు కూడా పేర్కొనడం గమనార్హం. బహిరంగంగా ఇంత బరితెగింపు వసూళ్ళు ర్యాంపు వద్ద జరుగుతున్నా టీజీఎండీసీ సిబ్బంది తమకేమీ తెలియనట్లు వ్యవహరించడంపై లారీ యజమానులు, డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బుకింగ్‌లోనే ఒక్కో లారీ నుంచి రూ.350 రోడ్డు సెస్‌పేరుతో వసూలుచేస్తున్న టీజీఎండీసీ యాజమాన్యం రోడ్డు సమస్యపై స్థానిక గ్రామస్తులతో మాట్లాడడానికి కూడా నిరాకరించడమేమిటని లారీ యజమానులు ప్రశ్నిస్తున్నారు. ఇన్ని డబ్బులు చెల్లించినా తమకు ర్యాంపుల వద్ద కనీస మౌళికవసతులు కూడా లేకపోవడంతో అనాదల్లా తిండి, నీరు లేక మూడురోజులు అవస్థలు పడ్డామని, అధికారులు ఈ విషయాలపై దృష్టిసారించాలని విలేకరుల ఎదుట వాపోయారు. కమలాపురంతోపాటు రవాణా జరుగుతున్న రహదారిలో ఉన్న గ్రామస్తులందరి పరిస్థితి ఇదే అయినప్పటికీ ఏఒక్క అధికారి కానీ, కాంట్రాక్టర్ కానీ గురువారం మధ్యాహ్నం వరకు చొరవ చూపకపోవడంతో లారీలు వదలాలని గ్రామస్తులతో డ్రైవర్లు వాగ్వివాదం పడ్డారు. ప్రత్యామ్నాయ మార్గం ద్వారానే ఇసుక రవాణా జరగాలితప్ప మా గ్రామాల మీదుగా ఎట్టిపరిస్థితుల్లో ఇసుకర్యాంపుల లారీలను నడవనివ్వమని గ్రామస్తులు డ్రైవర్లకు, కాంట్రాక్టర్లకు, ఇసుక సొసైటీ సభ్యులకు సమస్యను తెల్చిచెప్పారు. తప్పని పరిస్థితుల్లో మణుగూరు సీఐ పాటి నాగబాబు కమలాపురం గ్రామం చేరుకొని సంబంధిత కాంట్రాక్టర్, టీజీఎండీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి ర్యాంపు నిర్వాహణ ఈ విధంగా సాగితే లా అండ్ ఆర్డర్ సమస్యలు తీవ్రమయ్యే పరిస్థితి ఉన్నదని తెల్చిచెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుచేసి లోడింగ్ ఇవ్వాలని టీజీఎండీసీ అధికారులకు సీఐ నాగబాబు సూచించారు. దీనిపై స్పందించిన అధికారులు రవాణా రహదారిని ఏర్పాటుచేసుకోవాల్సిన బాధ్యత రైజింగ్ కాంట్రాక్టర్‌కే ఉందని, ఈ విషయంపై ఇంతకంటే స్పష్టమైన హామీనివ్వలేమని వారు తెల్చిచెప్పడంతో సమస్య పరిష్కారమయ్యే వరకు లోడింగ్ నిలుపుదల చేయాలని సీఐ టీజీఎండీసీ అధికారులను కోరారు. సీఐ హామీమీదట లోడింగ్ అయిన వరకు వాహనాలు వెళ్లేందుకు గ్రామస్తులు అనుమతినిచ్చారు. ఇకపై తమ గ్రామాల మీదుగా ఖాళీ లారీలు కూడా తిరగనివ్వబోమని, ఇసుక లారీలకు, రైజింగ్ కాంట్రాక్టర్‌కు తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు.

# పుచ్చకాయల గురవమ్మ మృతి నివాళులర్పించిన కూనంనేని

**కామేపల్లి,ఆగస్టు 14 ప్రభాత వార్త:**

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెంది సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు సతీమణి పుచ్చకాయల గురవమ్మ (63) గురువారం మృతి చెందారు. అందుకు సంబంధించిన వివరములు కుటుంబీకులు, సిపిఐ పార్టీ శ్రేణులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. గురవమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందింది. పుచ్చకాయల గురువమ్మ మృతదేహంపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు భాగం హేమంత రావు, దండి సురేష్, జితేందర్ రెడ్డి, ఎర్ర బాబు, ఏపూరి లతా దేవి, గోవిందరావు, సింగు సం ం సి ం ప శ ంా వ్ర , తాా టి వెంకటేశ్వర్లు, సీతమహాలక్ష్మి మ్మ, మాజీ డిసిసిబి అధ్యక్షులు కూరాకుల నాగభూషణం, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కార్పొరేటర్ చావానారాయణ రావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వల్లభనేని రామారావు తదితరులు పార్టీ జెండా ఉంచి పూలమాలతో నివాళులర్పించారు. గురవమ్మ మృతి తీరని లోటు అని, ఆమె సేవలు మరువ లేనివని అన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు పుచ్చకాయల కోటయ్య, పుచ్చకాయల వీరనారాయణ, ఎర్రబోయిన నాగేశ్వరరావు, పుచ్చకాయల తిరుపతిరావు, పుచ్చకాయల రమేష్, వంకాయలపాటి ప్రసాద్, సతకోటి సత్యనారాయణ, ప్రభాకర్, అమిరిబోయిన తిరపయ్య, షేక్ సలీమ్, గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని గురవమ్మకు నివాళులు అర్పించారు.



# మృతదేహంతో కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా

## మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**మునగాల ఆగస్టు 14 ప్రభాతవార్త**

మునగాల మండల కేంద్రానికి చెందిన సిరికొండ రాజేష్ ( 40) గడ్డి మందు తాగి మృతి చెందడంతో మృతికి కారకులైన వారిని శిక్షి ంచాలని మృతదేహంతో ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో స్టార్టర్లు మోటర్లు దొంగతనం చేశారని ఆరోపణతో ఫిర్యాదు చేయడంతో గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషి రాజేష్ పై కక్ష సాధింపుగా పోలీసులతో విచారణ చేపట్టడంతో మనస్థాపానికి గురై మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు. మృతుడు తన మృతికి కారకులమైన వారిపై తన సెల్ ఫోన్ తో వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో వైరల్ చేయడం



జరిగింది. గత కొంతకాలంగా కౌలు భూములు వ్యవసాయం కొనసాగిస్తూ జీవనం గడుపుతున్న రాజేష్ కు దొంగతనం ఆరోపణపై బలంగా విచారణ కొనసాగించడంతో మనస్థాపానికి గురైనట్లు వీడియోలో తెలిపారు. కుటుంబానికి న్యాయం చేసి మృతికి కారకులైన వ్యక్తులపై శిక్షి ంచాలని మృతదేహంతో ధర్నాకు దిగారు. కుటుంబానికి పెద్దదిక్కుగా వ్యవహరించే రాజేష్ మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. గతంలో తన సోదరుడు మృతి చెందడంతో వారి పిల్లలు కూడా రాజేష్ సంరక్షణలోనే పోషిస్తున్నట్లు చెప్పారు. సంఘటన స్థలానికి సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు చేరుకొని వారికి సర్ది చెప్పడం జరిగింది. అనంతరం మృతదేహాన్ని గ్రామ పెద్ద ఇంటి ముందు వేసి ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు బంధువులకు సర్ది చెప్పడంతో ధర్నాని విరమించుకున్నారు.

**ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు**

ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన సిరికొండ రాజేష్ (40) గడ్డి మందు తాగి మృతి చెందిన విషయమై మునగాల చెందిన ఒకరు బరాకత్ గూడెం చెందిన ఇద్దరు ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. అందులో ఒకరు వికలాంగుకుమారుడు ఉన్నట్లు తెలిపారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అల్లుగు పారుతున్న చెరువులు

**మేళ్లచెరువు ఆగష్ట్ 14 ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాలలో గత మూడు రోజుల నుంచి కుండపోతగా భారీ వర్షాల వల్ల గ్రామాలన్నీ ఎటు చూసినా ఎక్కడ చూసినా జలమయంగా మారిపోయాయి. మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల పెద్ద చెరువు, చిన్న చెరువు, వివిధ గ్రామాల్లో ఉన్న చెరువులన్నీ పొంగి పొర్లుతూ అలుగులు పా రుతు రాకపోకలకు పూర్తి స్థాయిలో అంతరాయం ఏర్పడింది. కందిబండ సమీపాన మేళ్లచెరువు.. కోదాడ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న పెద్ద బ్రిడ్జిల వ ద్ద నీటి ప్రవాహం ఉధృతమైంది. రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. నల్లబండగూడెం గ్రామపరిధిలోగల బ్రిడ్జి నీటి ప్రవాహంతో కూలిపోయింది. రామా పురం, రేవూరు, హేమ్లతండా గ్రామాలపరిధిలో గల వాగులు, వంకలు ఉధృతంగా రహదారులన్నీ జలమయ్యాయి. ఎర్రగట్టుతండా వద్ద నీటి ప్రవాహంతో రోడ్డు అంతా కోతకుగురై రాకపోకలు స్థంభించాయి. అన్ని గ్రామాల పరిధిలోగల ఇటీవల వేసిన వరిపైర్లు జలమయం అయ్యాయి.



నీట మునిగాయి. భారీ వర్షాల వల్ల పాతగోడలు, వెనుకటి రోజుల గోడలు కూలిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలను, గ్రామాలను, చెరువులను, ప్రవహిస్తున్న వాగుల ను మండల అధికారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిశీలిస్తున్నారు. ప్రజలు చేపల వేటకు వెళ్లవద్దని, పశువులు, మేకలు, గొర్రెలు మేతకు పొ లాలకు, వ్యవసాయ భూముల వద్దకు వెళ్లకూడదని, పురాతనమైన పాత ఇండ్లలో నివాసం ఉండవద్దని, ప్రయాణాలను రద్దు చేసుకోవాలని, పిల్లలను, చిన్నారులను ఇంటి నుంచి బయటకు పంపవద్దని, ఇంకా రెండు, మూడురోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని అధికారులంతా ప్రజలకు వివరిస్తున్నా రు. అత్యవసర సమయంలో మండలస్థాయి అధికారులకు గానీ, గ్రామ కార్యదర్శులకుగానీ వెంటనే సమాచారం ఇచ్చినట్లయితే అన్ని విధాలుగా ప్రభుత్వ యంత్రాంగం రాత్రింబవళ్లు సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు హామీ ఇస్తున్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, తహసి ల్దార్ నూకల రాజేందర్‌రెడ్డి, ఎస్ఐ పరమేష్, ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్‌తోపాటు అన్ని గ్రామ కార్యదర్శులు, అన్నిశాఖల సిబ్బంది పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

### ఆవులు స్వాధీనం

**తల్లాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త**



తల్లాడ ఎస్సై-2 వెంకటేష్ తన సిబ్బందితో గురువారం మధ్యాహ్నం సమయంలో తల్లాడ రింగ్ సెంటర్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా కల్లూరు వైపు నుండి వేగంగా వస్తున్న ఏపి 39 యూవై 9490 వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా వ్యాన్‌లో 9 ఆవులు కుక్కపడి ఉండగా, ఆవులను స్వాధీనపరచుకుని డ్రైవర్ శీతల దుర్గా ప్రసాద్, ఆవులను హైద్రాబాద్ కోతకు అక్రమంగా రవాణా చేయుచున్న దేవరపు శివ, ప్రకృతి శివ, హైద్రాబాద్‌కు చెందిన మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

# స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని చాటడమే తిరంగ ర్యాలీ



**. క్లొణిజర్ల ఆగస్టు 14 ప్రభాత వార్త:**

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటడం కోసమే హర్ ఘర్ తిరంగా ర్యాలీ అని కొణిజర్ల మండల బీజేపీ అధ్యక్షుడు కవిడ మురలీ కృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొణిజర్ల బీజేపీ మండల అధ్యక్షులు కవిడ మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల అంబేద్కర్ సెంటర్ నుండి తనికెళ్ల వరకు బైక్ లతో హర్ ఘర్ తిరంగ ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకొని కేద్రం ప్రభుత్వ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎదురయ్యాలని పిలుపునివ్వడంతో అందరూ మీమీ ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్స రాలు పూర్తి అవుతున్న వేల దేశం సంతోషంలో ఉన్నదని, అందుకు గల కారణం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్రం సంపాదించుకో గలిగామని, నాటి అమరుల త్యాగాలను గుర్తు చేసి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సోమ దరియాసింగ్ , కవిడ రాంబాబు, నోముల జనార్ధన్, పొట్లపల్లి నాగార్జున, గాంధీ, శంకర్, కవిడ రాము తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు పెంచాలి.... కాలుష్యాన్ని నివారించాలి

**గరిడేపల్లి, ఆగస్ట్ 14, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మొక్కలు పెంచి కాలుష్యాన్ని నివారించాలని గరిడేపల్లి ఎంపీడీవో సరోజ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో గురువారం హరితహారం పథకంలో భాగంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో మొక్కలు పెంచాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ కాలుష్యం నివారణ కోసం, భావితరాలకు మంచి భవిష్యత్తును అందించేందుకు మొక్కలను పెంచాలన్నారు. కేవలం ఇండ్లలోనే కాకుండా పంట పొలాలలో కూడా అందరు మొక్కలు నాటాలని కోరారు. ప్రభుత్వం నర్స రీల ద్వారా పండ్ల మొక్కలు, పూల మొక్కలు, ఇతర మొక్కలను పెంచి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మొక్కలు పెంచి కాలుష్యాన్ని నివారించేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ బండా నర్సి రెడ్డి, తదిత పాల్గొన్నారు.

# గిట్ల కడితే... గట్ల కూల్తున్నాయ్..!

**-అధికారుల నిర్లక్ష్యమా..? కాంట్రాక్టర్ ఇష్టారాజ్యమా?**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*





భద్రాచలం పట్టణంలోని రెడ్డిసత్రం సమీపంలో గల ఇటీవల డ్రైనేజీ నిర్మాణం చేపట్టగా గత రెండు రోజులుగా కురిసిన మోస్తారు వర్షాలకు ఆ డ్రైనేజీ కూలిపోయింది. దీంతో సదరు కాంట్రాక్టర్ హుటాహుటిన కూలిన డ్రైనేజీ శిథిలాలను జేసీబీ ద్వారా తొలగించి మరలా మరమ్మత్తులు పనులను చేపట్టారు. ఇది గమనించిన స్థానికులు ఇటువంటి వర్షాలకు డ్రైనేజీ కూలిపోవడమేమిటని ముక్కున వేలేసుకున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడమే దీనికి కారణమని మండిపడ్డారు. కొందరికి సదరు కాంట్రాక్టర్ సహచరులు నూతనంగా నిర్మించిన డ్రైనేజీ కనుక ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆరకపోవడం వలన ఎగువ నుంచి వచ్చే వరదను తట్టుకోలేక కూలిందని బదులిచ్చారు. ఏది ఏమైనా కాంట్రాక్టర్ల పట్ల సంబంధిత అధికారుల ఉదాసీనత భావం ఎక్కువ అవుతుందని, అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో ఏ విధంగా జరుగుతున్నాయ్ ..? ఎంత వరకు నాణ్యతగా చేస్తున్నారు ...? అన్న అంశాన్ని పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.




## కల్లూరి వీరభద్రానికి సంతాపం తెలియజేసిన మిడియం బాబురావు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మంగవాయి బాడువాలో కారం పుల్లయ్య అధ్యక్షతన గురువారం జరిగిన కల్లూరు వీరభద్రం సంతాప సభలో మాజీ ఎంపీ పాల్గొన్న మిడియం బాబురావు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వీరభద్రం మరణం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు మరీ ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. కల్లూరు వీరభద్రం చిన్నప్పటినుంచి పార్టీ సభ్యుడిగా చురుకుగా పనిచేస్తూ పార్టీ శాఖ కార్యదర్శిగా మండల కమిటీ సభ్యుడిగా ఎదిగారని అని ఆయన కొనియాడారు. ఈ ప్రాంతంలో పార్టీ పటిష్టపరచడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, మర్మం చంద్రయ్య, ఎలమంచి శ్రీనుబాబు, సరియం కోటేశ్వరావు, ఎలమంచి వంశీకృష్ణ, కొరసా చిలకమ్మ, ఖాదర్ బాబు, కల్లూరి లక్ష్మయ్య, సిలవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు శ్రీరామరక్ష బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్

**-అబద్దాలు ప్రచారం చేయటంలో కాంగ్రెస్ యూనివర్సిటీ గొప్పది**

**-పట్టణానికి పరిమితమైన భద్రాచలం ఎమ్మెల్యే**

**-విద్యాలయాల్లో ఎక్కడ చూసినా ఫుడ్ పాయిజన్‌లే**

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అని ఆ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. గురువారం స్థానిక రాఘవనిలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... అబద్దాలు చెప్పడంలో కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీ గొప్పదని విమర్శించారు. భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పట్టణానికి పరిమితమయ్యారని, పట్టణంలో ఉంటే నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఎలా కనపడతాయని ప్రశ్నించారు. భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు ఇసుక లారీల వలన రోడ్డు ధ్వంసం అవుతుంటే స్థానిక ఎమ్మెల్యే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. భద్రాచలం అభివృద్ధి మా ప్రభుత్వంలో గోదావరి కరకట్ట పటిష్టతకు నిధులు కేటాయించామని, భద్రాచలం నియోజకవర్గానికి ఎమ్మెల్యే తెచ్చిందేమిటో చెప్పాలన్నారు. ఆరు గారెంటీల పేరుతో 120 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్కటి కూడా సవ్యంగా అమలు చేయని లేకపోయిందని విమర్శించారు. ప్రజలను, విద్యార్థులను, వెనుకబడిన వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ ముక్కు నేలకు రాసి సబ్బండ వర్గాల ప్రజలను క్షమాపణ అడగాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఎక్కడ చూసిన గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు ఆసుపత్రుల పాలు అయ్యారన్న వార్తలు వస్తున్నాయని, ప్రభుత్వం ఏర్పడి అనేక నెలలు గడుస్తున్న నేటికి ఒక విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం ఒక రేవంత్‌రెడ్డి సర్కారుకే సాధ్యమైందని అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో తాలిపేరు ఎడమ కాలువ గండిపడి ఆఖరి ఆయకట్టవరకూ నీరు అందడం లేదని, పంటలకు నీరు ఇచ్చే దిక్కులేదు కాంగ్రెస్ ప్రభుత్వం లోని దుయ్యబట్టారు. భద్రాచలం పట్టణ అభివృద్ధికి ఆనాడు కరకట్ట, సెంట్రల్ లైటింగ్ నిర్మాణంకు నిధులు కేటాయించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, వేసిన శిలాఫలకాల పక్కన శిలాఫలకాలు వేసి, మేమే చేస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కరకట్ట రిటైలింగ్ వాల్ కూలి పోతే పట్టించుకునే దిక్కులేదని తెలిపారు. పాత్రికేయ సమావేశంలో నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం ప్రేమ్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, దుమ్ముగూడెం మండల నాయకులు రావులపల్లి పృథ్వీ, యువజన నాయకులు కీసర యువరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు అయినాల రామకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు రావూరి రవి కిరణ్, తూతిక ప్రకాష్, మణుగూరు మండల కో కన్వీనర్ నూకారపు రమేష్, ప్రభు కుమార్ తదితరులు ఉన్నారు.

## దుమ్ముగూడెంలో భారీ వర్షం

**- సున్నంబట్టి ,సింగవరం మారేడుబాక రహదారుల పైకి చేరిన వర్షపు నీరు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలో గురువారం రాత్రి భారీ వర్షపాతం నమోదయింది దీంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు మండల పరిధిలోని సున్నం బట్టి బైరాగులపాడు ప్రధాన రహదారిపైకి వర్షపు నీరు చేరింది అలాగే సింగవరం మారేడుబాక ప్రధాన రహదారిపై కూడా వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది దుమ్ముగూడెం మండలంలో గత 24 గంటల్లో 7.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు భారీ వర్షానికి పలు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి మండలంలోని అనేక చెరువులు పూర్తిస్థాయిలో నిండాయి చత్తీస్గడ్ సరిహద్దు ఉన్న చిన్నగుబ్బలమంగి ప్రాజెక్టుకు భారీ వరదనీరు చేరడంతో ప్రాజెక్టు అలుగు పోసుకుంది.

**-పలు చెరువులను పరిశీలించిన అధికారులు**

భారీ వర్షాల వల్ల పూర్తి స్థాయిలో నిండిన చెరువులను, ప్రాజెక్టును దుమ్ముగూడెం మండల అధికారులు తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎస్సై గణేష్, ఇరిగేషన్ ఏఈ రాజుసుహాస్, పలువురు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు పైడాకులమడుగు గ్రామం వద్ద ఉన్న చిన్నగుబ్బలమంగి ప్రాజెక్టు అలుగు పోసుకోవడంతో క్షేత్రస్థాయిలో అక్కడి పరిస్థితిని పరిశీలించారు. మారాయిగూడెం వద్ద పారికలవాగు, గౌరవరం సమీపంలోని బ్రిడ్జి ప్రవాహ పరిస్థితిని, వర్షపు నీటి ప్రవాహ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు ప్రజలకు సూచించారు.



## ఇసుక లారీలను నిలుపుదల చేసి నిరసన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని చెరుపల్లి గ్రామ సమీపంలో ఇసుక లారీలను గ్రామస్తులు నిలుపుదల చేశారు. చర్ల - భద్రాచలం ప్రధాన రహదారి గుండా ఇసుక లారీలు తిరుగుతుండడంతో రహదారి పూర్తిగా మరమ్మత్తులకు నోచుకుంది. ఆంధ్రలోని ఎటపాక సమీపంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుండడంతో ఆంధ్ర పోలీసులు ఎటపాక సమీపంలోని పాలిటెక్నిక్ మీదుగా చెరుపల్లి వైపు ఇసుక లారీలను దారి మళ్లించారు. దుమ్ముగూడెం మండలంలోని చెరుపల్లి చెక్‌పోస్టు మీదుగా వెళ్తున్న నిలుపుదల చేశారు. ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయ్యిందని, ఈ రహదారిని కూడా ధ్వంసం అవుతుందని, ఇసుక లారీలను ఇటు తిప్పవద్దంటూ లారీల ముందు కూర్చోని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం "ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు విద్యార్థులకు ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను తెలియ జేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ యన్.మధు సూదనరావు, యస్.శేషయ్య సమన్వయంతో విజయవంతం చేసారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 14 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన లైబ్రరీ హాల్ లో ఏర్పాటు చేసిన న్యాయవాదుల సమావేశం లో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ చేతుల మీదుగా బార్ అసోసియేషన్ సభ్యులు అందరికి హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదుల వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంజూరు అయిన ఈ కార్డు ద్వారా ఒక్కొక్క న్యాయవాది, తనతో పాటు తన కుటుంబ సభ్యులకు సంవత్సరానికి రెండు లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం పొందుతారని లక్కినేని సత్యనారాయణ తెలిపారు. ఈ రెండు లక్షల రూపాయల పరిధిని ఐదు లక్షలకు పెంచాలని లక్కినేని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపా అధ్యక్షులు జనపరెడ్డి గోపికృష్ణ, కోశాధికారి కనకం చిన్నికృష్ణ, మహిళా రిప్రజెంటేటివ్



ఆడపాల పార్వతి, సీనియర్ న్యాయవాదులు యం.ఏ.రజాక్, ఏపూరి బాబురావు, పోసాని రాధాకృష్ణమూర్తి, జంగాల పద్మనాభరావు, ఆడపాల మహాలక్ష్మి, రేపాక మనోరమా, మల్లేల ఉషారాణి, యస్. భానుప్రియ, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, ఉప్పుశెట్టి సునీల్, డి.సామంత్, యెర్ర కామేష్, సంకుబాపన అనుదీప్, వడ్లకొండ హరి ప్రసాద్, అంకుష్ పాష, దేవేంద్ర వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ముందస్తు పంద్రాగస్టు వేడుకలు

రుద్రంపూర్, ఆగస్టు 14 – ప్రభాతవార్త:






దేశ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా కొత్త గూడెం కార్పొరేషన్ 12వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం అంటే జెండా ఆవిష్కరణ మాత్రమే కాదని, బానిస సంకెళ్ళు తెంచడానికి మన పూర్వీకులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, నీతిగా నిజాయితీగా దేశ అభివృద్ధి కోసం కృషి చేసే సంకల్పం చేసుకోవడమని ఈ సందర్భంగా కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశ సార్వభౌమత్వం సమగ్రత కులమతాలకు అతీతంగా అందరూ కలిసి కట్టుగా జీవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని చేసిన ప్రసంగాలు, సాముస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సారేజహ్నా సే అచ్ఛా హిందుస్తాన్ హమార అంటూ చిన్న పిల్లలు చేసిన నృత్య ప్రదర్శన అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానా అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు లక్ష్మీప్రసన్న, శిరీషా, నీలా, నసురత్, సల్మా, సరస్వతి, విజయలక్ష్మి, నాజీయా, సుహాన, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా

రుద్రంపూర్, ఆగస్టు 14 – ప్రభాతవార్త:

ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ శ్రేణులతో కలిసి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జే.వి.ఆర్. ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్, గౌతమ్ ఖని ఓపెన్ కాస్ట్ అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ల కార్మికులతో మహా ధర్నాను విజయవంతంగా నిర్వహించారు. సింగరేణి కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం పోరాడుతూ, యాజమాన్యం మొండి వైఖరి, నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని డిమాండ్ చేశారు, ఈ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు, జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద నిరసన నినాదాలు చేస్తూ, తమ సమస్యలను బహిరంగంగా వెల్లడించారు, అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజుకు డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేయడం జరిగింది. ముఖ్య డిమాండ్లు... 31 జూలై మెడికల్ బోర్డు నిర్ణయాలను రద్దుచేసి పునఃనిర్వహించాలి, యూజీ నుండి అనారోగ్యం తో అన్ఫిట్ అయిన కార్మికులకు సర్ఫేస్ సూటబుల్ జాబ్ ఇవ్వాలి,హౌసింగ్ పథకం ద్వారా ప్రతి కార్మికుడి సొంతింటి కల నెరవేర్చాలి. పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మినహాయింపు అధికారులు పొందిన విధంగా కార్మికులకూ వర్తింపజేయాలి, భూగర్భ గనుల ప్రారంభాన్ని భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వెంటనే చేపట్టాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్



నాయకులు, బ్రాంచ్ కార్యదర్శులు, ఫిట్ కార్యదర్శిలు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్స్ కమిటీ మెంబర్స్,టెంపుల్ కమిటీ మెంబర్స్, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు,శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, డిఎల్ఆర్ కార్మికులు, తదితరులు పాల్గొని ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు వెంటనే పెంచాలి...

కొత్తగూడెం, ఆగస్టు 14 – ప్రభాతవార్త:

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 43వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న చలో ప్రజా భవన్ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి అడ్డాలలో పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం



26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కే బ్రహ్మాచారి ,షేక్ షావలి, కందగట్ల సురేందర్ ,దొడ్డ రవి, కే.సత్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల ప్రేమికుడికి గవర్నర్ తేనేటి విందుకు ఆహ్వానం

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 14 – ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షకుడు మొక్కల రాజశేఖర్కు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాజ్ భవన్ నుండి ఆహ్వానం అందింది. సింగరేణి కార్మికుడు మొక్కల రాజశేఖర్ గత ఐదు సంవత్సరాలుగా ప్రతి రోజూ ఒక మొక్క నాటడం వాటిని సంరక్షించడం ఆదర్శనీయమని కొత్తగూడెం డిఎస్పి ఏఆర్ రెహమాన్ తెలిపారు. గతంలో మన్ కీ బాత్ కార్యక్రమంలో స్వయంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించి ప్రశంసించడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కే కాక తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ప్రతి ఒక్కరూ రాజశేఖర్ని ఆదర్శంగా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ త్రీ టౌన్ చుంచుపల్లి సిఐలు కరుణాకర్, శివ ప్రసాద్, ఆర్ వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్చంద్, కార్యదర్శి సింగరేణి డిప్యూటీ డివైజియం కలవల చంద్రశేఖర్, లయన్ షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అధికారులు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 14 – ప్రభాతవార్త:



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జిల్లా రవాణా శాఖ అధికారులు వన్ టౌన్ పోలీసులు సంయుక్త తనిఖీలు నిర్వహించారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జిల్లా ఇన్చార్జి రవాణా శాఖ అధికారి ఆర్టిఓ వెంకటరమణ, వన్టౌన్ సిఐ ఎం కరుణాకర్లు పలు వాహనాలను తనిఖీ చేసి వాహన దారులకు లైసెన్సులు వాహనాలకు ఫిట్నెస్ కాగితాలు అన్ని అనుమతి పత్రాలు ఉన్నాయా లేదా అని తనిఖీలు నిర్వహించారు. సరైనపత్రాలు లేని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి పత్రాలు లేని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో ఇంచార్జ్ వి. వెంకటరమణ, సిఐ కరుణాకర్లు మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహనాలకు అన్ని రకాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ విజయతో పాటు పలువురు పోలీసులు ఆర్టిఏ సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

## పీవీకేలో సేఫ్టీ ట్రైనింగ్ మెషిన్ ప్రారంభం

రుద్రంపూర్, ఆగస్టు 14 – ప్రభాతవార్త:

పీవీకే నం. 5 ఇన్‌క్లైన్ గనిలో విజువల్ సేఫ్టీ ట్రైనింగ్ మెషిన్ ప్రారంభంపీవీకే నం. 5 ఇన్‌క్లైన్ గనిలో విజువల్ సేఫ్టీ ట్రైనింగ్ మెషిన్‌ను కార్పొరేట్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ టి. సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పీవీకే నం. 5 ఇన్‌క్లైన్ గని ఏజెంట్‌ఆర్. బి. మాథో, మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు, గని కార్మికులు హాజరయ్యారు. ఈ విజువల్ సేఫ్టీ ట్రైనింగ్ మెషిన్ ద్వారా గని కార్మికులకు ఆధునిక పద్ధతుల్లో భద్రతా శిక్షణ అందించడం, ప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించడం ద్వారా



సురక్షితమైన గని కార్యకలాపాలను మరింత బలోపేతం చేయవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# రోజు ఒక పాఠశాల

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 14 – ప్రభాతవార్త:

కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ రోజు ఉదయం తన పాఠశాల అయిన రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటగా విధులు నిర్వహించిన అనంతరం ప్రతిరోజు క్రమంగా ఒక ప్రాథమిక పాఠశాలను దర్శిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు పాఠశాల నిర్వహణ మొదలగు విద్యాభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తూ తగు సూచనలను ఇస్తూ అనంతరం మండల విద్యా కార్యాలయంలో హాజరగుతూ ఎలాంటి పెండింగులు లేకుండా విధులను నిర్వహిస్తున్నారు. నేడు న్యూ గొల్లగూడెం పాఠశాలను సందర్శించి, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన అనంతరం



పాఠశాల నిర్వహణలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భుజించారు. పాఠశాల విద్యలో విద్యార్థులే కీలకమని, వారి అభివృద్ధికై కృషి చేయాలన్నారు.

# సమస్యలు చెప్పండి పరిష్కారం చూపుతాను

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

బూర్గంపహాడ్ , ఆగస్టు 15, ప్రభాతవార్త:

పినపాక నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఉన్నటువంటి మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త అభివృద్ధి తారక మంత్రంగా చెప్పుకుంటూ వెళ్లాలని సమస్య ఉంటే చెప్పండి పరిష్కారం తానే చూపుతాను అని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని వేపలగడ్డ పంచాయతీ లోని వేపలగడ్డ గ్రామంలోని నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అదే పంచాయతీ పరిధిలోని పోలవరం గ్రామంలో 15 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు కింద అంగన్వాడి నూతన భవనానికి భూమి పూజ చేశారు. అనంతరం టేకులచెరువు నగిరిపేట గ్రామాలలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుంది అన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో నుండి పట్టణ గ్రామాల వరకు రోడ్లు, డ్రైనేజీలు, పలు ప్రభుత్వ భవనాలు మంజూరు విషయంలో కోట్ల రూపాయలు నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఒకపక్క తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో ఉన్న మరొక పక్క ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ప్రజా పాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అందుకు నిదర్శనమే ఇటీవల డ్వాక్రా రుణాలు మంజూరు, మహిళ శక్తి పేరుతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు, పలు వ్యాపార రంగాలలో మహిళలకు రుణాలు మంజూరు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శ ు ది ధ త ో పనిచేస్తుందన్నారు.



బుర్గంపాడు మండలం ఉన్నటువంటి అన్ని పంచాయతీలలో సిసి రోడ్ల నిర్మాణాలు కోసం నిధులు మంజూరు చేయించడం పూర్తి చేసి ప్రారంభించడం శరవేగంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. సమస్యలు ప్రజల నుంచి స్వీకరించిన వెంటనే పరిష్కార మార్గం చూపుతున్నామని అన్నారు. భారీ మెజారిటీతో గెలిపించిన తనను ప్రజలకు సేవ చేసే అదృష్టం వచ్చిందని అందుకు అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయనని అన్నారు. రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గానికి మొదటి విడతలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల సంఖ్య కంటే మరొక 2500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నిరుపేద కుటుంబం ఉండి ఇల్లు లేని వారు ఉంటే వెంటనే వారికి మంజూరు చేస్తున్నానన్నారు. విడతలవారీగా నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని రానివారు అధైర్య పడవద్దని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధి గానే ఉంటూ ప్రజల చూసిన మేరకు వారి అవసరాల మేరకు అభివృద్ధి విషయంలో ఎంత ఖర్చు అయినా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడానికి తను సిద్ధంగా ఉన్నానన్నారు. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఎలా ఓటేసి గెలిపించారు రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా ప్రజలు ఓట్లేసి గెలిపించాలన్నారు. కొత్త పాత అనే లేకుండా కాంగ్రెస్ పార్టీ జెండాపై ప్రతి ఒక్కరు పనిచేసి ఎలాంటి మనస్పర్ధలు లేకుండా ముందుకెళ్లాలన్నారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుంటానని ఏ కార్యకర్తకు అవసరమైన తను వారికి అండగాను అంటానని నేరుగా తనను కలవచ్చని సూచించారు. మండలంలో ఉన్నటువంటి నాయకులు ఎలాంటి విభేదాలకు పోవద్దని ఇష్టపడి ,కష్టపడి ఎన్నో అవమానాలు ఎదుర్కొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నమని అందుకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు రానున్న రోజుల్లో సమున్నత స్థానం కల్పించి కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకున్న వారికి న్యాయం జరుగుతుందని ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి, సిడిపిఓ రేవతి, వివిధ శాఖల అధికారులు, మాజీ జడ్పిటిసి బట్ట విజయ గాంధీ, మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు బాదం రమేష్ రెడ్డి, భజన సతీష్, అశోక్ రెడ్డి, కైపు శ్రీనివాస్ రెడ్డి, దాసరి సాంబ, చిప్పరాజు, కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.






## వెంగళరావు ప్రాజెక్ట్ తాత్కాలిక అలుగు గండి

**- వృధాగా పోతున్న నీరు**

**- ఆందోళనలో అన్నదాతలు**

చంద్రుగొండ ప్రభాతవార్త :



చంద్రుగొండ మండలంలోని ఉన్న వెంగళరావు ప్రాజెక్ట్ అలుగు గండిపడి కొన్ని సంవత్సరాల గడుస్తున్న క్రమంలో అన్నదాతలు కోసం ప్రతి సంవత్సరం అధికారులు లక్షలు రూపాయలు ఖర్చు చేసి తత్కాలికంగా ప్రాజెక్టులో నీరు నిల్వ ఉండే అందుకు కట్టను ఏర్పాటు చేసి అన్నదాతలకు ఒక పంటకు నీరు అందిస్తున్నారు ఈ సంవత్సరం ప్రభుత్వం ఎట్టకేలకు 33 కోట్లకు పైగా నిధులు వెచ్చించి ప్రాజెక్ట్ అలుగును నిర్మించే అందుకు నిధులు మంజూరు చేయగా ఆ టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ ఈ సంవత్సరం కూడా తాత్కాలిక అలుగు నిర్మాణం కోసం కట్టను నిర్మించన కాంట్రాక్టర్ నాణ్యత లోపంతో చేపట్టగా బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వరద ప్రవాహానికి కట్టకు గండిపడి నీరు మొత్తం వృధాగా పంట పొలాలపై ప్రవహిస్తూ చంద్రుగొండ సీతయ్య గూడెం గ్రామాల మధ్యలో ఉన్న వాగు బ్రిడ్జిపై నీరు ప్రవహించడంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పంచాయితీ సిబ్బంది పంచాయతీ ట్రాక్టర్ ట్రక్కులను విలువైపులా ఉంచారు ఇకపోతే ఆ ప్రాజెక్ట్ నమ్ముకుని సుమారు 2500 ఎకరాలకు పైగా వరి నాట్లు వేయగా గురువారం ఉదయం ప్రాజెక్ట్ అలుగు గండి పడటంతో అన్నదాతలు కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసినారు ప్రాజెక్టు తాత్కాలిక అలుగు కట్టను నాణ్యత లోపంతో చేయడంతోనే గండిపడి నీరు వృధాగా పోతున్నాయన్నారు ఇతగాడు చేతిలో మరో 33 కోట్లకు పైగా నిధులతో నిర్మించునున్న ప్రాజెక్ట్ అలుగు ఎలా నిర్మిస్తాడో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు దగ్గరుండి అలుగు పనులు చేపట్టకపోతే కోట్లు రూపాయలు గంగపాలు కాకుండా చూడాలని అన్నదాతలు అధికారులను కోరుచున్నారు.

## జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించిన బిజెపి నాయకులు.

**- ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావం**

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 14 (ప్రభాతవార్త):



పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై మనదేశం ఆపరేషన్ సింధూర్ పేరుతో మిస్సైల్ దాడులు చేపట్టిన విషయం పాఠకులకు విదితమే. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించింది. ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావం తెలిపి. సైనికుల పోరాట స్ఫూర్తిని ప్రశంసించి. అన్నపురెడ్డిపల్లి మండలం, రాజాపురం గ్రామంలో పాఠశాల విద్యార్థులు, బిజెపి పార్టీ నాయకులు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా...జాతీయ పతాకాలుతో హర్ ఘర్ తిరంగా ర్యాలీని గురువారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు జుబ్బురి రమేష్. బిజెపి పార్టీ ఓబీసీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జఠంగి కృష్ణ. బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు బన్నే శ్రీనివాస్. చిన్నం అప్పారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావుని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్, కో.కన్వీనర్లు కణితి రాముడు, ఎం.డీ.జానీపాషాలు గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా దుయ్యబట్టారు. రేగా వంటి ఒక విజన్ ఉన్న నాయకుడని తన జాతి ప్రయోజనాల కొరకు ఆయన చేసిన కృషి మరవలేనిదని, ఎన్నో ఏండ్లుగా గిరిజనులు పోడు భూముల కొరకు పడుతున్న కష్టాలను చూడలేక దీనికి శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతోనే ఆయన ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌ని ఒప్పించి కేంద్ర ప్రభుత్వం అడ్డుచెప్పినప్పటికి అసెంబ్లీ లో పోడు భూములకొరకు ప్రత్యేక జీవో 140 చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కానీ పోడు సమస్యను తీర్చి గిరిజనులకు పట్టాలు ఇప్పించిన ఘనత రేగాకే దెందుతుందని పేర్కొన్నారు. ఆనాడు రేగా చేసిన కృషికి ఫలితంగానే ఇప్పుడు కాంగ్రెస్ అని చెప్పుకునే డా.తెల్లం గెలవటానికి ప్రధాన పాత్ర పోషించారని, అది గమనించకుండ ఆయన మీద అవాకులు, చెవాకుల మాట్లాడటం మీ అవివేకానికి నిదర్శనం అని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు రోడ్ల పరిస్థితి ఏమిటో చూడాలని హితవు పలికారు.

## బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ యాత్ర



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : బిజెపి భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర గురువారం నిర్వహించారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, రండి మన జాతీయ జెండాను ఎగురవేద్దాం!. మాతరం మాతరం వందేమాతరం!. భారత్ మాతకు జిందాబాద్.అనే నినాదాలతో అయ్యప్ప గుడినుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్,జిల్లాకౌన్సిలర్ నిడదవోలు నాగబాబు. మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ములిశెట్టి రాంమోహన్ రావు, పీసీ కేశవ్, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి ,ఓబీసీ మండల నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, , యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, బీజేవైఎం నాయకులు హరీష్, సాయి, లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు దురుసోజు పాండు రామాచారి, గార్లపాటి శ్రీను,డిగ్రీ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తిని సామాజిక అభివృద్ధికి ఉపయోగించాలి

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్
- కేంద్ర సమాచార శాఖ తెలుగు స్వాతంత్ర్య పోరాట యోధుల ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన డీఐఈఓ
- యువత బాధ్యతాయుత ప్రవర్తనే అభివృద్ధికి దోహదపడుతుందని సూచన
- రెండు రోజుల పాటు నగరంలో కొనసాగనున్న ప్రదర్శన

వరంగల్ బ్యూరో, ఆగస్టు 14, ప్రభాతవార్త : భారతదేశానికి స్వేచ్ఛా వాయువులు అందించేందుకు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల స్ఫూర్తిని నేటి యువత గ్రహించాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి. శ్రీధర్ సుమన్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ వరంగల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎస్‌వీఎన్ రోడ్‌లోని ఏవీవీ కాలేజీలో ఏర్పాటు చేసిన !!తెలుగు స్వాతంత్ర్య పోరాట యోధుల ఫోటో ఎగ్జిబిషన్!!కు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఫోటో ఎగ్జిబిషన్ నిర్వాహకులైన ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి సూరునేని శ్రీధర్ పొందుపర్చిన అరుదైన చిత్రాలు, వివరాలను ఈ సందర్భంగా వివరించారు. తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల గురించి నేటి యువత, ప్రజానీకానికి సమగ్ర వివరాలు తెలిసి ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆగస్టు 14, 15 తేదీలలో కొనసాగే ఈ ప్రదర్శనను వీక్షి ంచాలని ఆయన సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జి. శ్రీధర్ సుమన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాట యోధులు చేసిన త్యాగ ఫలితంగా భారతదేశం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా ప్రవర్తనతో వ్యక్తిగత, సామాజిక అభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. తెలుగు పోరాట యోధుల చిత్ర ప్రదర్శన ఏర్పాటు అభినందనీయమని నిర్వాహకులను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అభినందించారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల మాట్లాడుతూ, యువత తమకు ఇష్టమైన అంశాలలో చూపిన ఉత్సాహం కంటే జీవితాన్ని గొప్పగా మలచుకునేందుకు దోహదపడే ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవీవీ విద్యాసంస్థల లైఫ్‌టైం మెంబర్ చందా శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు అయిన తమ తాత చందా కాంతయ్య త్యాగాలను ఈ ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా గుర్తు చేసుకున్నామని పేర్కొన్నారు. త్యాగధనుల గురించి తెలియచేసే వేదికగా ఏవీవీ కళాశాలను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏవీవీ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ యువత చెంతకు ఫోటో ఎగ్జిబిషన్ రూపంలో వచ్చిన అరుదైన సమాచారాన్ని తమ జ్ఞాన సంపద పెంపొందించుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగశీలతకు ఫోటో ఎగ్జిబిషన్ అద్దంపట్టిందని తెలిపారు. ఫోటో ఎగ్జిబిషన్ పురస్కరించి స్కూల్, కాలేజీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ప్రసంగం పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అతిథులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్ వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి కె. శ్రీనివాస్ రావు, కళాశాల సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.







## స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు పనిచేయాలి..

- పత్తి పంట నష్టంపై వెంటనే సర్వే నిర్వహించాలి..
- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు
- పెట్టుబడిదారుల ప్రయోజనాలే పాలకులకు ముఖ్యం..
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు

**బోనకల్, ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు పనిచేయాలని గత మూడు రోజులకు కురుస్తున్న అకాల వర్షాల వలన దెబ్బతిన్న పత్తి పంట నష్టం పై వెంటనే అధికారులు సర్వే చేయాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం పసుపులేటి నరేష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలోనే ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. సిపిఎం శ్రేణులు నిరంతరం ప్రజా పోరాటాలలోనే నిమగ్నం కావాలన్నారు. గ్రామాలలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, ఆ ప్రజా సమస్యలను గుర్తించటమే సిపిఎం శ్రేణులు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. వీటితోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కూడా పోరాటాలు నిర్వహించాలన్నారు. పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం అవుతాయనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు ఎవరని ఆయన కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. కాంగ్రెస్ కు చెందిన వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం బాధాకరమన్నారు. అర్హులైన నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని, వారిని విస్మరించి తమ ఇష్టానుసారంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామంటూ చెబుతూనే మరోకవైపు కాంగ్రెస్ కు చెందిన వారికే ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని విమర్శించారు. గత మూడు రోజులుగా భారీ వర్షాల వలన మధిర నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధానంగా పత్తి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటల నష్టం పై వెంటనే సర్వే నిర్వహించాలని కోరారు. దెబ్బతిన్న పంట రైతులకు పరిహారం చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో అన్నదాతల నష్టపోతూనే ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పదవుల కోసం, పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం చివరకు ప్రజలకు ఓటు హక్కు కూడా లేకుండా చేస్తుందని విమర్శించారు. భారత రాజ్యాంగంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువ కూడా లేకుండా బిజెపి ప్రభుత్వం అధికారం కోసం చేయరాని నేరాలు చేస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు తుళ్లూరు రమేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, కొమ్మినేని నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, నల్లమోతు వాణి, నోముల పుల్లయ్య, చిట్టిమోదు నాగేశ్వరరావు, మద్ది తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# భారీవర్షాలతలో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు

## - మంత్రులు పొంగులేటి, తుమ్మల

## - సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష



కొత్తగూడెం, ఆగస్టు 14 – ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ .. జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదవుతున్నప్పటికీ, చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో గరిష్టంగా 125 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనదని తెలిపారు. అయినప్పటికీ ఎటువంటి పంట నష్టం, ఆస్తి నష్టం లేదా వరద ప్రభావం ఇప్పటివరకు సంభవించలేదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారని తెలిపారు, ప్రతి గంటకు పరిస్థితిని సమీక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణ స్పందన కోసం జిల్లాలో విస్తృత ఏర్పాట్లు చేశామని వివరించారు. జిల్లాలో భద్రాచలంలో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం, పాల్వంచలో ఎస్‌టిఆర్ఎఫ్ బృందం, అలాగే కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చాతకొండ పోలీస్ బెటాలియంలో 100 మంది శిక్షణ పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వరంగల్ లో వచ్చిన వరదలకు ప్రజలకు సహాయం అందించేందుకుగాను పాల్వంచ ఎస్డిఆర్ఎఫ్ బృందం పంపించామని తెలిపారు. అదేవిధంగా రోపులు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, హ్యాండ్ మైకులు వంటి అత్యవసర పరికరాలు జిల్లా మరియు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఫైర్ శాఖ వద్ద 2 బోట్లు, పోలీస్ శాఖ వద్ద 5 బోట్లు – మొత్తం 7 బోట్లు జిల్లాలో మోహరించబడి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి విపత్తు పరిస్థితులు తలెత్తినా జిల్లా పరిపాలనా యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సి పి ఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఓ ఎస్ డి వెంకటరమణ మరియు ఏవో అనంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





కొత్తగూడెం, ఆగస్టు 14 – ప్రభాతవార్త:

కొత్తగూడెం ప్రగతి మైదానంలో రేపు జరగబోయే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ నుండి కార్యక్రమం ముగిసే వరకు జరిగే అన్ని ఏర్పాట్లను సమగ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉదయం 9:30 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇస్తారు. ఈ కార్యక్రమంలో మార్చ్ పాస్ట్, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, శకటాల ప్రదర్శన, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక బ్యాక్‌డ్రాప్, పోలీసు సాయుధ దళాల మార్చ్ పాస్ట్, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం వంటి కార్యక్రమాల నిర్వహణ పగడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, డి.ఆర్.డి.ఏ., డ్వామా, వ్యవసాయం, సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానవనం, సూక్ష్మ సేద్యం, తదితర శాఖలు ఏర్పాటు చేసే స్టాల్స్ ఆకర్షణీయంగా ప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే ఛాయాచిత్ర ప్రదర్శనలు, అధికారులకు మరియు వివిపీలకు గ్యాలరీలు, మంచినీటి వసతి, వాహన పార్కింగ్ వంటి సదుపాయాలు పకడ్బందీగా ఉండాలని, వర్షం వచ్చినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

## - ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 14 – ప్రభాతవార్త:



రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు. వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు మరియు నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేసారు. చంద్రుగొండ పరిధిలోని సీతాయిగూడెం నుండి తిప్పనపల్లి వైపు ఉధృతంగా ప్రవహిస్తున్న ఎదుళ్ల వాగును ఎస్పీ సందర్శించడం జరిగింది.

# మావోయిస్టుల స్మారక స్థూపం ధ్వంసం...

## - డంప్ స్వాధీనం

చర్ల, ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా థానా పామేడ్ మరియు టార్రెమ్ ప్రాంతంలోని ఉద్దమల్ల గ్రామ అడవుల్లో గల మావోయిస్టుల స్థూపాన్ని భద్రత బలగాలు ధ్వంసం చేశారు. గురువారం థానా పామేడ్ ప్రాంతంలోని గుండ్రాజ్‌గూడెం, బాద్సేన్‌పల్లి, మంగల్తోర్, ఉద్దమల్ల వైపు మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ కింద సుక్మా జిల్లా నుంచి కొబ్రా 208, కేరిపు 228, కోబ్రా 203 సంయుక్త బృందాలు ప్రచారానికి బయలుదేరగా ఈ ఆపరేషన్ సమయంలో ఎదురుపడిన మావోయిస్టు స్మారక స్థూపాన్ని కూల్చివేశారు. అదేవిధంగా కొమట్పల్లి అటవీ కొండ ప్రాంతంలోని పెద్ద రాళ్ళ మధ్య మావోయిస్టులు దాచిపెట్టిన ఆయుధ



డంప్, పేలుడు పదార్థాలు బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. డంప్‌లో ఒక భార్మర్ తుపాకీ, బీజీఎల్ రౌండ్లు, రాడ్లు, బీజీఎల్ భాగాలు, పేలుడు తయారీ సామాగ్రి (పీఈకే, యూరియా, విద్యుత్ వైర్లు), మందుగుండు సామాగ్రి పర్సు, వివిధ పరిమాణాల ప్రెజర్ కుక్కర్లు ( 10లీటర్లు, 5 లీటర్లు, 3 లీటర్లు) రంపపు బ్లేడ్లు, స్పీకర్‌లు మొదలైనవి ఉన్నాయి.



# అత్యంత భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లి బోనాలు

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 14 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్క ృతీ సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకుంటున్న శ్రావణమాసం బోనాల పండగను గురువారం నాయుడుపేట సుతారి బజార్ కాలనీ వాసులందరూ వెంకీ స్వామి చౌదరి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లికి ఎంతో ఇష్టమైన నైవేద్యాన్ని మట్టి కుండలలో వండుకొని తలపై పెట్టుకుని శివశక్తిల నృత్యాలతో అత్యంత వైభవంగా డిజె సౌండ్‌తో, డప్పు వాయిద్యాలతో, కన్నుల పండుగా ఊరేగింపుగా వెళ్లి బెస్ట్



కాలనీలో ముత్యాలమ్మ దేవాలయంలో ఉన్న అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,



సుఖ సంతోషాలతో, పిల్లాపాపలతో పాడి పంటలతో, సిరి సంపదలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, మంగయ్య, జయమ్మ, సతీష్, రజినీ, నిత్య, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వారం రోజులలో రెండవ జత ఏకరూప దుస్తుల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలి
- పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతంకు పైగా ఉండాలి
- యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ వివరాలు 10 రోజులలో అప్ డేట్ చేయాలి
- ప్రణాళికాబద్ధంగా పీఎం శ్రీ నిధులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రతి నెలా 4వ శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించాలి
- విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, విద్యా విభాగం ఆగస్టు 14, ప్రభాతవార్త :**

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. యూ.డి.ఐ.ఎస్.ఈ. వివరాల నమోదు, ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, మధ్యాహ్న భోజనం, బ్యాగ్ లెస్ డే నిర్వహణ, కేజీబీవి, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష అభియాన్ గైడ్ లైన్స్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో పని చేయాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని, ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే కార్పోరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించవచ్చని అన్నారు. పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, వివిధ హెడ్ క్రింద నిధులు మంజూరు చేసినప్పటికీ చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా అపరిశుభ్రత, నిరుపయోగంగా ఉన్న పాత సామాన్లు కనిపిస్తున్నాయని అన్నారు. పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఆ వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ లను కలెక్టర్ ఆదేశించారు. ఏక రూప దుస్తుల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈఓ లకు మెమో జారీ చేయాలని అన్నారు. వారం రోజులలో నోట్ బుక్స్, వర్క్ బుక్స్, పాఠ్య పుస్తకాల, ఏక రూప దుస్తుల పంపిణీ పూర్తి చేయడంతో పాటు వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, సాంకేతిక సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని, పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. పాఠశాలలకు పిల్లలు సరిగ్గా హాజరు కాకపోతే సిలబస్ సకాలంలో పూర్తి కావడానికి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతం పైగా ఉండాలని అన్నారు. జిల్లాలో కొంతమంది విద్యార్థులు ఎఫ్.ఆర్.ఎస్. లో రిజిస్టర్ కాలేదని, వీరి రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయ్యే ఉపాధ్యాయుల జాబితా అందించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించిన వివరాలు వంద శాతం అప్ డేట్ చేయాలని అన్నారు. పోర్టల్ లో త్రాగునీటి సరఫరా లేని పాఠశాలల వివరాల ప్రకారం క్రాస్ చెక్ చేసి 10 రోజుల్లో వివరాలు అందించాలని అన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన టాయిలెట్స్ ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్ సరఫరా లేదని పోర్టల్ లో నమోదయిందని, ఆ వివరాలు క్రాస్ చెక్ చేయాలని అన్నారు. జిల్లాలో గుడిసెల్లో ఉంటున్న ప్రభుత్వ పాఠశాలలు, శిధిలావస్థలో ఉన్న పాఠశాలల స్థానంలో కంటైనర్ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని, ఆధార్ కార్డు లేని పిల్లలకు మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా తప్పనిసరిగా అపార్ జనరేట్ కావాలని, దీనికి సంబంధించి ప్రైవేట్ పాఠశాలలకు గైడ్లైన్స్ జారీ చేయాలనీ కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్స్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అవసరమైతే అదనపు కంప్యూటర్లను ప్రొక్యూర్ చేసి అందిస్తామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 56 వేలకు పైగా విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ ఉన్న 236 పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని అన్నారు. జీరో ఎన్ రోల్ మెంట్ ఉన్న పాఠశాలలోని స్టాఫ్ ను జిల్లాలో అవసరం ఉన్న పాఠశాలలకు బదిలీ చేయాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నిరుపయోగంగా ఉన్న పాత ఫర్నిచర్, ల్యాబ్ సామాగ్రినీ పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పిచ్చిమొక్కలు తొలగించాలని అన్నారు. పాఠశాలలో రెగ్యులర్ గా శ్రమదానం నిర్వహించాలని అన్నారు. పీఎం శ్రీ నిధులను పాఠశాలలు సమర్ధవంతంగా వాడుకోవాలని అన్నారు. ఈ నిధులతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పన, క్రీడలు ఆడేందుకు సామాగ్రి ప్రొక్యూర్మెంట్ మొదలగు అవసరాలకు వినియోగించాలని అన్నారు. పక్కా ప్రణాళికతో పిఎం శ్రీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి ఇస్రో స్టేషన్ పరిశీలనకు టూర్ పంపే విధానం ప్లానింగ్ చేయాలని అన్నారు. విద్యార్థుల ఎంపికకు పాటించాల్సిన పద్ధతి పై గైడ్ లైన్స్ తయారు చేయాలని అన్నారు. విద్య అనేది తరగతి గదులలోనే కాకుండా మొక్కలు పెంపకం, అనర్గళంగా మాట్లాడటం, డిబేట్ లలో పాల్గొనడం, క్రీడలు ఆడటం, పాటలు పాడటం వంటి అనేక రకాలుగా ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇకనుంచి ప్రతి నెల 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే గా నిర్వహించాలని, ఆ రోజు స్పోర్ట్స్, డిబేట్, పాటలు పాడటం, మొక్కల పెంపకం, మాక్ అసెంబ్లీ పిల్లలతో ఏర్పాటు చేయడం, పిల్లలు సరదాగా గడిపేలా ప్లానింగ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగపద్మజ, ఎం.ఈ.ఓ. లు, సి.ఆర్.పి. లు, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ లు, ఏఎంఓ., సిఎంఓ., ప్లానింగ్ కోఆర్డినేటర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.




# వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, ఆగస్టు 14 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు మరో రెండు రోజులు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన హెచ్చరించారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్‌లో లేదా ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.

# మహిళాశక్తి క్యాంటిన్ ప్రారంభం



**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 14 – ప్రభాతవార్త:**

జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ ఎస్. జయలక్ష్మి రామవరంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఎంసీహెచ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను డీఎంహెచ్‌వో ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత, ఆమె స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేసి, రికార్డులను ధృవీకరించి, సంబంధిత సిబ్బందిని సకాలంలో రికార్డులను సమర్పించాలని ఆదేశించారు. సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను సందర్శించి, స్టాక్ స్థితిని తనిఖీ చేశారు. ఇతర కేంద్రాలలో స్టాక్ అందుబాటులో ఉంటే, అవసరాలను



తీర్చడానికి అవసరమైన విధంగా దానిని మళ్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిరావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ సరళ, డాక్టర్ ఉదయ్, డాక్టర్ పుల్లా రెడ్డి, డాక్టర్ ఎండి ఫైజ్ మొహియుద్దీన్, ఎల్. రామచందర్, శారద, అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# హై లెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 14 :**

సూపర్ మండలం గొల్లగూడెం గ్రామం నుండి సర్వాయిపాడు బంజర వరకు నూతనంగా నిర్మించబడిన ఒక కోటి 40 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు,హై లెవెల్ బ్రిడ్జిని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలనుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అయినటువంటి రేషన్ కార్డులు,సన్న బియ్యం పథకం,రైతు బీమా,రైతు భరోసా రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఉచిత కరెంటు,500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత ప్రయాణాలు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం లాంటి పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మణిధర్, ఎంపీడీవో రవీంద్ర



ప్రసాద్, ఐసిడిఎస్ సిడిపిఓ రేవతి, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ మణిదీప్, ఐటీడీఏ డిఈ మధుకర్, ఏఈ ప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,ఓరుగంటి రమేష్ తోట సత్యనారాయణ,ఆవుల రవి తూము వీరరాఘవులు, తెల్లం వీరభద్రం ఎండి షరీఫ్ ,తాటి సుజాత,పొడియం అనిల్ ,బొబ్బాల నగేష్ కోలా శశికాంత్ గుర్రం తిరుపతి,రావులపల్లి నరసింహారావు షారుక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఫించన్లు ఇవ్వాలి

**- కొమరం కాంతారావు**

**కరకగూడెం, ప్రభాతవార్త:**



అర్హులైన పేదలందరికి వృధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మండలంలో ప్రతి గ్రామం నుండి ఇప్పటికే దరఖాస్తు తీసుకుని ఉన్నప్పటికీ వందల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని గత ప్రభుత్వంలో కూడా వందల సంఖ్యలో పెండింగ్లో ఉన్నప్పటికీ వాటిని అర్హులైన వారికీ అందించడంలో ప్రజా ప్రభుత్వం విఫలమవుతుందని వారన్నారు .పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించటమే ఇందిరమ్మ రాజ్యం యొక్క లక్ష్యం అంటున్న పాలకవర్గ పెద్దలు వికలాంగులకు పింఛన్లు ఇచ్చే దిక్కు లేదా అని వారు తీవ్రంగా విమర్శించారు. వారికి ఇందిరమ్మా రాజ్యం వర్తించదా అని ఎదేవా చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఒక్కరికి కూడా కొత్తగా పింఛన్ ఇచ్చిన దాఖలు లేవని వారన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదని ఇచ్చిన వాగ్దానం ప్రకారం పింఛన్దారులందరికీ పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సత్యం, కనితి రాజు, తాటి దేవయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులు నల్లబ్యాడ్జీలతో నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సీఎంవోఏఐ ఆధ్వర్యంలో గురువారం అధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న అధికారులందరికీ ప్రతిభ ఆధారిత 2023-24 సంవత్సరానికి సంబంధించి ఇన్సెంటివ్ సత్వరమే చెల్లించాలని ఇతర న్యాయబద్దమైన కోరికలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, సీఎంవోఏఐ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీపతిగౌడ్, మదన్నాయక్, డాక్టర్ సురేష్, మధుబాబు, సతీష్కుమార్, రమేష్, బి.శ్రీనివాసచారి, వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు.


# పంచాయతీలలో వెలుగులో నింపడమే లక్ష్యం

**- మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు**

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 14:**







విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో తన కర్తవ్యాన్ని నిర్వహించి, అంకితభావంతో పనిచేసి,అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పినపాక మండల పంచాయతీ అధికారి గడ్డం వెంకటేశ్వరరావుకు జిల్లా పంచాయతీ విభాగంలో భాగంగా ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా గుర్తింపు దక్కింది.మండలంలో ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సున్నితమైన సమస్యలను సైతం చాకచక్యంగా పరిష్కరించడంలో మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరవు సఫలీకృతులయ్యారు. రోజురోజుకు వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చెందుతున్న ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్,సీతంపేట ప్రధాన రహదారి, ఏడూళ్ళ బయ్యారం సెంటర్,జానంపేట ప్రధాన రహదారి పై ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగింపుకు ఈ అధికారి చేసిన కృషి ప్రశంసనీయం.పైన పేర్కొన్న ఏ ఒక్క గ్రామ పంచాయతీలో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా తనదైన శైలిలో సమస్యాత్మక సమస్యలను అత్యంత సమర్థవంతంగా పరిష్కరించిన ఘనత ఈయన సొంతం.ఆక్రమణలకు గురైన ఫుట్ పాత్ లను పరిరక్షించడం ఒక ఎత్తయితే.. గిరిజన గూడేలలో తాగునీటి సమస్య పరిష్కరించడంలో మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు చేసిన కృషితో గిరిజన ప్రాంతాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందారు.మండల కేంద్రంగా గతంలో ఎందరో పంచాయతీ అధికారులు ఇక్కడ పనిచేశారు.ఆ సమయంలో తాము కార్యాలయానికి వెళ్ళామా, సాయంత్రానికి ఇంటికి వచ్చామా అనే క్రమంలోనే తమ విధులు నిర్వహించారే తప్ప, క్షేత్రస్థాయిలో ఎక్కడా కూడా తమ పూర్తిస్థాయి అధికారాలతో స్థానిక సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపించలేదు. విధి నిర్వహణలో నిర్మొహమాటంగా పనిచేయడమే తన కర్తవ్యంగాభావించి తన విధి నిర్వహణలో ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, అంకితభావం ప్రజలకు నిస్వార్థ సేవ చేయాలనే కోరికే తనను ఉత్తమ ఉద్యోగిగా నిలిపిందని మండల పంచాయతీ అధికారి నిలిపిందని గడ్డం వెంకటేశ్వరరావు అన్నారు. ప్రతిభావంతమైన తన పనిని నైపుణ్యంతో సమర్థవంతంగా నిర్వర్తించడంలో ఎటువంటి ప్రలోభాలకు గురి కాలేదు అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులను పంచాయతీల అభివృద్ధికి అనునిత్యం మార్గనిర్దేశం చేయడం, గ్రామపంచాయతీలో ఏదైనా సమస్యలు సమస్యాత్మకంగా కనబడితే,ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలతో మమేకమై ఒక జట్టుగా పని చేయడం వంటివి అనేక సందర్భాలలో మెరుగైన ఫలితాలు ఇచ్చాయన్నారు. తను నిర్వహిస్తున్న విధుల పట్ల నిబద్ధత, అంకితభావంతో ఉండమే తన జీవిత లక్ష్యమన్నారు. ఏజెన్సీ మండలంలో నిస్వార్థమైన ప్రజలకు సేవ చేయడం తన అదృష్టం మని ఆ అవకాశాన్ని సద్విని చేసుకోవడానికి భవిష్యత్తులో సైతం కృషి చేస్తానని ఆయన చెప్పుకొచ్చారు.




# విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన

**- పొలంబాట కార్యక్రమంలో రైతులతో డిఈ జీవన్ కుమార్**

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 14:**



రైతుల వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్ రైతులను కోరారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన పొలంబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జానంపేట,పినపాక, ఇ బయ్యారం గ్రామాలలోని రైతులతో కలిసి వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ శాఖ అధికారులు పర్యటించారు. రైతుల పొలాల్లో వంగిపోయి ఉన్న స్తంభాలను సరిచేశారు. అనంతరం వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ సరఫరా సమస్య ఉన్నప్పుడు సొంతంగా ఎవ్వరు మరమ్మతులు చేయకూడదన్నారు. ట్రాన్స్ఫార్మర్ చెడిపోయినట్లాయితే విద్యుత్ శాఖ వాహనంలోనే తీసుకెళ్లి మరమ్మతులు చేసి ఇస్తామని తెలిపారు. ప్రతీరైతు అధికారికంగా కనెక్షన్ తీసుకున్న తర్వాతే విద్యుత్ వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యుత్ సిబ్బంది విద్యుత్ సబ్స్టేషన్ లో, సరఫరా లో అంతరాయాన్ని చేదించే సమయంలో విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం డి జీవన్ కుమార్ చేపట్టారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్, వీరారెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్లు,లైన్ మెన్లు, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# బిటి రోడ్లను నిర్మించాలి ఎస్ సి సెల్ అధ్యక్షుడు వెన్నా అశోక్

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 14 :**



మండలంలో చింతిర్యాల క్రాస్ రోడ్డు నుండి పాత చింతిర్యాల వరకు, అలాగే ఆనందాపురం నుండి కట్టవారిగూడెం వరకు బీటీ రోడ్లను మంజూరు చేయాలని పినపాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు నిర్మించినప్పుడు తిరిగిన భారీ లోడ్ ల వల్ల, ఇసుక రవాణా వలన ఈ రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని,రహదారి 4 గ్రామ పంచాయతీల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని,ఈ రోడ్లకు 7.5 కి మీ విస్తీర్ణంతో 2.42 కోట్ల రూపాయలతో బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంబంధిత శాఖకు ప్రపోజల్స్ పెట్టామని, కానీ నూతన ప్రభుత్వం వచ్చి 20 నెలలు అయినా గాని దీనిని పట్టించుకోవట్లేదు అని. తక్షణమే ఈ రోడ్లను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

# చిన్నారులు.. రాధాకృష్ణులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14 :** మణుగూరు మండలంలోని బొంబాయి కాలనీ ఎక్సలెంట్ హైస్కూలు నందు గురువారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషదారణలో అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ యూసఫ్, కరెస్పాండెంట్ జే.ఎం ఖాన్, ఖాదర్, యాకూబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా సరఫరా చేయాలని న్యూడెమోక్రసీ ధర్నా..

ఇల్లందు, ఆగస్టు 14, ప్రభాతవార్త:





రైతాంగానికి సరిపడా యూరియాను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేస్తూ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద రోడ్డుపై ధర్నా నిర్వహించారు. అనంతరం గోవింద్ సెంటర్లోని వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అవునూరి మధు మాట్లాడారు. రైతాంగానికి సరిపడా యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. యూరియా కొరకు రైతాంగం నెల రోజుల నుండి పనులు మానుకొని విక్రయ కేంద్రాల వద్ద క్యూలో నిలబడి పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు దేశానికి వెన్నెముకని, రైతే రాజు అంటూ రైతన్న సమస్యలను పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. యూరియా కొరకు నెల రోజులుగా రైతాంగం ఆందోళనలు చేస్తున్నప్పటికిని ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రైతాంగానికి సరిపడ యూరియాను అందించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (యంఎల్) న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి వాంకుడోత్ మోతిలాల్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్, డి.ప్రణయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

**- ఎంపికైన వారికి అభినందనలు తెలిపిన జిఎం**

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 14, ప్రభాతవార్త :

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నందు నిర్వహించే 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఎంపిక కాబడినటువంటి ఉత్తమ ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య జిఎం కార్యాలయంలో వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులలో వీరు కనబరిచిన క్రమశిక్షణ కష్టం శ్రమను గమనించిన సింగరేణి సంస్థ మిమ్మల్ని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయబడిందని ఇదే స్ఫూర్తితో పని చేయాలని తోటి ఉద్యోగులకు కూడా మీరు స్ఫూర్తిదాయకంగా ఉండాలని మీరు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావడంలో మీ కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు. ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులు: బండి సీతారాములు, ఫిట్టర్, కె.ఒ.సి2, ఉత్తమ (ఎన్.సి.డబ్ల్యు.ఎ) ఉద్యోగి వీరిని కొత్తగూడెంలో సి యం.డి యాన్. బలరాం చేతుల మీదుగా సన్మానము చేయనున్నారు. దారావత్ గోపి సింగ్ ఈ.పి. ఆపరేటర్, జె.కె.5 ఓసి,(ఉత్తమ ఉద్యోగి) అరికల లక్ష్మన్ రావు



- ఈ.పి. ఆపరేటర్, జె.కె.5 ఓసి,(ఉత్తమ ఉద్యోగి) గుగులోత్ బసు - ఎలక్ట్రీషియన్, కె.ఓ.సి2 (ఉత్తమ ఉద్యోగి)తుమ్మరాజేశ్వర్ రావు హెడ్ ఓవర్మన్, కె.ఓ.సి(ఉత్తమ ఉద్యోగి) రామచంద్రపురపు హేమంత్ కుమార్ జనరల్ మజ్దూర్, సి.హెచ్.పి.(ఉత్తమ ఉద్యోగి) ఉత్తమ ఉద్యోగులను ఇల్లందు ఏరియా సి.ఇ.ఆర్. క్లబ్ జె.కె. కాలనీ నందు ఉదయం 09.30 గంటలకు జరిగే వేడుకలలో జి.యం వి.కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానం చేయబడును. కావున ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరు కావాలని కోరారు.









## జెకె 5 ఓసి విస్తరణ ప్రాజెక్టును ప్రారంబించాలి..

**- జియం కార్యాలయం ముందు ఐఎన్టియుసి ధర్నా..**

ఇల్లందుటౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త:



నూతన జెకె 5 ఓసి విస్తరణ పూసపల్లి ప్రాజెక్టును ప్రారంబించాలని ఐఎన్టియుసీ ఇల్లందు ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు, సెంట్రల్ జనరల్ సెక్రెటరీ గోచికొండ సత్యనారాయణ లు డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో జియం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలని కోరారు. సింగరేణి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలన్నారు. జులై 31న జరిగిన మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఐఎన్టియుసి భావిస్తుందని, అందువల్ల ఆ బోర్డును రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరారు. అండర్ గ్రౌండ్ లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతుందని, అందువల్ల కనీసం అధికారుల లాగా పేర్క్సు పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరారు. సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నందున ఈ విధా నాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. సింగరేణి వైద్యశాలలో నాణ్యతతో కూడిన మందులను అందుబాటులో ఉంచాలని, నాణ్యతలేని మందుల వల్ల కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే తీర్చాలని తెలిపారు. బిజినెస్ పెండింగ్లో ఉన్న 3,700 కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించాలని కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని కోరారు. మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృష్ట్యా అన్ని గనులు, విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్, రెస్టు రూమ్ లలో ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏరియా జియంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ నాయకులు మహబూబ్, భూక్య నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గందె సదానందం, ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## వారసులకు కారుణ్య నియామక ఉద్యోగం ఇవ్వాలి

**- జిఎల్‌బికేఎస్ డిమాండ్**

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 14, ప్రభాతవార్త :



సింగరేణి భూగర్భ, ఉపరి తల గనుల్లో ఉద్యోగంచేసే కార్మికులకు గుండెజబ్బులు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పక్ష వాతం, మోకాళ్ల నొప్పులు, బిపి, షుగర్ తది తర అనేక రకాలైన జబ్బుల వల్ల ఉద్యోగం చేయలేకతమ విధులకు తరచూ గైర్హాజరు అవుతున్నారని సర్వీసు నుంచి తొలగించి తమ వార సులకు కారుణ్య నియామ కాల పద్ధతిలో ఉద్యోగం ఇవ్వాలని జిఎల్‌బికేఎస్ డిమాండు చేసింది. ఉద్యోగం చేసేందుకు శారీర్నకగా శక్తిలేక అన్ ఫిట్ చేయాలని మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకుంటే వారికి అవకాశం ఇవ్వకపోవడం రోగ పీడిత కార్మికులని వేధింపులకు గురిచేయడం అవుతుందని,జూలై 31న మెడికల్ బోర్డు చర్యలు ఇందుకు నిదర్శనంగా ఉన్నాయని యాజమాన్యం కార్మిక వ్యతిరేక చర్యలు మానుకోవాలని జిఎల్‌బికేఎస్ డిమాండు చేసింది. ఈ మేరకు ప్రసంగం ఆధ్వర్యంలో ఇల్లందు జనరల్ మేనే జర్ వీసం కృష్ణయ్యకు మెడి కల్ బోర్డు దరఖాస్తు దారులకు కారుణ్య ఉద్యోగాలు కల్పించాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమం లో ప్రతినిధి బృందంలో జెఎల్‌బికేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాపు కృష్ణ, రాష్ట్ర కోశాధికారి బయ్యా వరప్రసాద్, బ్రాంచి కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్‌లు ఉన్నారు.

## పిఎఫ్ ఇన్సూరెన్స్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, గోడములు నిర్మించాలి: టీయూసిఐ

**ఇల్లందు, అర్బన్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రగతిశీల అమాలి రైస్ మిల్ వర్కర్స్ యూనియన్(టియుసిఐ) ఆధ్వర్యంలో ఇల్లందు జిసిసి కార్యాలయానికి వచ్చిన నూతన గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్, ఎం తిరుపతి, కే సమ్మయ్య, డిఎం, ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కు, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని వారికి వివరిస్తూ, జిసిసిలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు ఉమ్మడి రాష్ట్రంలో పీఎఫ్ సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఈ కార్మికులకు పిఎఫ్ కట్టడం లేదని పిఎఫ్ తోపాటు ఈఎస్ఐ ఇన్సూ రెన్స్ సౌకర్యాలు కల్పించాలని, కార్మికులకు కార్యాలయం ఆవరణలో రేస్ట్ షెడ్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుని ఈ కార్మికులకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తూ జిసిసి సివిల్ సప్లై లో స్టోర్ చేసుకోవడం కొరకు ఇల్లందులో గోడంలు లేవని దీని మూలాన స్టాకు నిల్వ ఉంచే పరిస్థితి లేదని అన్నారు. వెంటనే గోడంల నిర్మాణాలకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించే విధంగా కృషి చేయాలని, ఛైర్మన్ భద్రాచలం డిఎంను కోరారు, వారు సానుకూలంగావిని, స్పందిస్తూ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ నరసింహారావు అకౌంటెంట్ భూషయ్య హమాలియూనియన్ సీనియర్ కార్మికులు భాగ్య శీను సంపత్ పాల్గొన్నారు.



## భూ భారతి రిజిస్ట్రేషన్ పారదర్శకంగా నిర్వహించాలి



**కూసుమంచి, ఆగస్టు 14 (ప్రభాతవార్త) :**
రిజిస్ట్రేషన్ అధికారులు భూ భారతి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రిజిస్ట్రేషన్లు ఎలా కొనసాగుతున్నాయని, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని సబ్ రిజిస్ట్రార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ సర్పంచులు చెన్నా మోహన్, గుండా దామోదర్ రెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రవి, ఎస్సై నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల క్రమంలో ఇల్లు దాటి బయటకు రావదు



**కారేపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త**
భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో పంచాయతీ ప్రజలు ఇల్లు దాటి బయటకు రావద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాజు మళ్ళాయి గూడెం పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రకారం ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం పంచాయతీలో మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూభారీ వర్ష పరిస్థితుల దృష్ట్యా . ప్రజలు అప్రమత్తంగా ఇండ్లలోనే ఉండాలని, తెలిపారు. ఇండ్ల నుండి అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. గ్రామస్థులు ఎవరు సమీపంలో వాగులు, వంకలు దాటడానికి ప్రయత్నించడం చేయవద్దని, నీటి వనరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడంతోపాటు ఇళ్లలో నిల్వ ఉన్న నీరును తొలగించాలని అన్నారు.కలుషిత నీరు, ఆహారం వల్ల డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయన్నారు. వీటి బారిన పడ్డవారికి జ్వరం, వాంతులు, విరోచనాలు ఉంటాయన్నారు. కీటక జనిత వ్యాధులు డెంగీ, గన్యా, మలేరియాతో ఎక్కువగా జ్వరం రావడం లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. ఏమాత్రం జ్వరం లక్షణాలు, నీరసంగా ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అత్యవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోను చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేట వైద్యశాలలో డిజిటల్ ఎక్స్‌రే, రక్తనిధి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే





**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వరావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన బ్లడ్‌బ్యాంక్, అత్యాధునిక డిజిటల్ ఎక్స్ రే సెంటర్‌ను ఎమ్మెల్యే జారేఆదినారాయణ గురువారం ప్రారంభించారు. అశ్వరావుపేట ఏజెన్సీ ప్రాంతంలో బ్లడ్‌బ్యాంక్ లేకపోవడంతో రక్తం కోసం తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లు. ఎన్నో ఏళ్ళతరబడి అత్యవసర సమయాల్లో బ్లడ్ కావాలంటే కొత్తగూడెం, సత్తుపల్లిప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చేది. స్థానిక ఎమ్మెల్యే చొరవతో రక్తనిధిఏర్పాటు అవడంతో ఏజెన్సీ వాసులు కష్టాలు తీరనున్నాయి. అత్యాధునిక ఎక్స రేసెంటర్ ను సైతం ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. అనంతరం రక్త నిధి ప్రారంభోత్సవ సందర్భంగా రక్తదానంచేసిన వారికి వైద్య సిబ్బంది పండ్ల రసాలు ఇచ్చారు. ఎమ్మెల్యే జారెఆదినారాయణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తంముగ్గిరికి ప్రాణం పోస్తుందన్నారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకురావాలన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, మెడికల్‌సూపరింట్‌డెంట్ రాధ రుక్మిణి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ మోనిక,డాక్టర్ నీకేష్, డాక్టర్ అర్షియా, డాక్టర్ ప్రకాష్, నర్సింగ్‌ఆఫీసర్స్, ఫార్మసీ సతీష్, కృష్ణ, జిలాని, సురేష్ వైద్య సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికజరిగింది. గురువారం జరిగిన మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశంలోఅద్యక్షులుగా మాదాల శివ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌గా పాండ్రంకిశివరాజు, సెక్రటరీగా మనుగొండ రాజు, కోశాధికారిగా జగదీష్, గౌర అధ్యక్షులుజలాల్, రమేష్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈసమావేశంలో ఎస్ రాజు, ఎస్ సురేష్, వి డిల్లీ, బలరామ్, సాయి, నాని తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ అంతిమయాత్రలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు

**కారేపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త:**
ఆర్మీ జవాన్ బానోత్ అనిల్ నాయక్ అంత్యక్రియల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అనిల్ కుటుంబ సభ్యులు,సోదరుడు బానోతు ప్రసాద్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గురువారం కారేపల్లి లో మాట్లాడుతూ అంతిమ యాత్రను విజయవంతం చేసే క్రమంలో అనిల్ పార్థివదేహానికి ఘన స్వాగతం పలికిన ప్రభుత్వ పాఠశాలల జూనియర్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులకు అధ్యాపకులకు,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు,మండల అధికారులకు,పోలీస్ శాఖాధికారులకు,ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులకు,వివిధ వ్యాపారవేత్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు కుటుంబ సభ్యుడిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలబడి,అనిల్ ప్రాణత్యాగానికి సంఘీభావం తెలిపిన తీరును ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు




## ఎమ్మెల్యే జారెకు వినతి



**దమ్మపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వస్తున్న ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని కోరుతూ సిఐటియు సమస్యలతోకూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు గురువారం అందజేశారు.మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి సిఐటియుజిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ముందు అంగన్‌వాడీటీచర్స్, హెల్పర్స్ కార్మిక సంఘాలతో కనీసం చర్చలు జరుపుకుండా నిర్ణయంచేయడం దురదృష్టమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైందిగాలేదని ఇది ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోగా పౌష్టికాహారం అందించేఐసిడిఎస్ ను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు. ప్రీ ప్రైమరీపీఎం శ్రీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోని నిర్వహించాలని, బోధనబాధ్యతను అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలని, విద్యవాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీలకు చెల్లించాలని,ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి అనుమతిఇవ్వరాదని, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్స్ హెల్పర్స్‌పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రఘు, జ్యోతి, విజయలక్ష్మి ్మ, సుజాత, యశోద, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంపులో విద్యుత్‌లైన్ పనుల శంకుస్థాపన



**దమ్మపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అంకంపాలెం పంచాయతీ ఎర్రగుంపులో గురువారం నూతనంగా మంజూరైనవిద్యుత్ లైన్ పనులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారెఆదినారాయణ శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జారె కొబ్బరి కాయకొట్టి పనులను ప్రారంభించారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వంకృషిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖఎడిఇ బి వెంకటేశ్వర్లు, సబ్ ఇంజనీర్ వెంకట్, ఎఇ సాయి కిరణ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం.

**కోదాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ శివారులోని ఎన్ఎస్పీ కాలువలో గుర్తుతెలియని ఒక పురుషుని మృతదేహం లభ్యమైనట్లు రూరల్ పోలీసులు గురువారం తెలిపారు. 40 నుండి 45 సంవత్సరాలు మధ్య ఉండి కాపుగల్లు గ్రామ శివారు లో విళీశి కాలవలో కంప చెట్లకు అడ్డుపడి ఉండి శవం ఉబ్బి కుళ్ళిపోయిన స్థితిలో ఉన్నట్లు తెలిపారు. తెల్లని చొక్కా నల్లని లోయర్ ధరించి ఉన్నాడన్నారు. కాపుగల్లు గ్రామ కార్యదర్శి వెంకటనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నిరుపయోగంగా జనరేటర్‌లక్షలాది రూపాయలు దుబారా

## అధికారులు పట్టించుకోరా

కారేపల్లి ఆగస్టు 14 (ప్రభాతవార్త)

ప్రజా అవసరాలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని విద్యుత్ సరఫరా నిలిచిపోతే జనరేటర్ ద్వారా ఉపయోగపడుతుందని ఆశించినప్పటి ప్రభుత్వం లక్షలాది రూపాయలు వ్యయం చేసి జనరేటర్ ఏర్పాటు చేసిన ఇప్పటివరకు ఎలాంటి వినియోగం లేకుండానే నిరుపయోగంగా మారిన తీరుకు నిదర్శనం. వివరాల్లోకెళ్తే సింగరేణి మండల రెవిన్యూ కార్యాలయం ఉపయోగం కోసమని ఏర్పాటుచేసిన జనరేటర్ నేడు నిరుపయోగంగా మారింది. లక్షలాది రూపాయల



వ్యయంతో ఏర్పాటుచేసి సంవత్సరాలు దాటడంతో వర్షానికి తడిచి ప్రస్తుతం తుప్పు పట్టిపోతుంది. 15 సంవత్సరాల క్రితం మండల రెవెన్యూ కార్యాలయానికి విద్యుత్ సమస్య ఉన్న క్రమంలో ప్రభుత్వం లక్షలాది రూపాయల వ్యయంతో జనరేటర్ ను ఏర్పాటు చేశారు. అయితే దీనికి సంబంధించి మెయింటెనెన్స్ లేకపోవడంతో పూర్తిగా ఉపయోగం లోకి లేకుండా పోయింది. ఈ కార్యాలయానికి ఎంతోమంది తాసిల్దారులు విధులు నిర్వహించారు కానీ జనరేటర్ వినియోగం విస్మరించినట్టుగా తెలుస్తుంది.. విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు బ్యాటరీల ద్వారానే రెవెన్యూ సిబ్బంది వినియోగించుకుంటున్నారు గాని అసలు జనరేటర్ ని పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. ఇటీవల బదిలీపై వచ్చిన ఎమ్మార్వో అయినా జనరేటర్ వినియోగానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

# యాదవ రెజిమెంట్ కలశ యాత్రకు ఘన స్వాగతం

కామేపల్లి,ఆగష్టు 14 (ప్రభాత వార్త):

యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని,యాదవులకు జనాభాపరంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు సమస్యలపై పోరాడాలని యాదవులను ఉద్దేశించి అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకలమల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్రోగ్రాం కన్వీనర్ సి.కిరణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో బీహార్ లోని పాట్నా నుండి చేపట్టిన యాదవ రెజిమెంట్ కలశ యాత్రకు కామేపల్లి మండలం పండితాపురం గ్రామం వద్ద అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున మేళతాళాలతో, యాదవ సాంప్రదాయమైన గంగిరెద్దులాట, కోలాట నృత్యం, పొడ పత్రపు బేరి నాదాలతో, వందలాది మందితో భారీ ఎత్తున గురువారం ఊరేగింపు ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు.పండితాపురం నుండి ఇల్లందు మెయిన్ రోడ్ లోని కొత్త లింగాల కోట మైసమ్మ గుడి వద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమం నిర్వహించి తదనంతరం మహబూబాబాద్ జిల్లా సరిహద్దు దోర్నకల్ వరకు ర్యాలీ కొనసాగింది.ర్యాలీలో మల్లి బాబు యాదవ్,కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ తో పాటు కోలాటం లో పాల్గొని నృత్యం చేసి





యాదవులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 1962లో జరిగిన భారత్ చైనా యుద్ధంలో యాదవ రెజిమెంట్ కు సంబంధించి 114 మంది యాదవ సైనికులు వీర మరణం చెందారని, అమరులైన వారి త్యాగాలను స్మరించి, గౌరవించకపోగా యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని,ఆర్థికంగా చాలా వెనకబడి ఉన్న యాదవ కులాన్ని బిసి డి నుండి బిసి ఎ గా మార్చాలని, బీసీ కులాల్లో అత్యధికంగా ఉన్న యాదవులకు చట్టసభల లో తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిలకల వెంకట నరసయ్య,టిపిసిసి కార్యదర్శి, నాగ సీతారాములు యాదవ్, జక్కుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పోలేబోయిన శ్రీహరి రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యత తో డిమాండ్లు సాధించుకోవచ్చని, ఉత్తర భారత దేశంలో ఇతర బీసీ కులాలను కలుపుకొని యాదవులు రాజ్యాధికారాన్ని శాసిస్తున్నారని, అగ్రకులాల రాజకీయ చదరంగంలో, పావులుగా మారవద్దని, బీసీలలో అధిక సంఖ్య బలం ఉన్న మనమే శాసించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాదవ్ విజన్ నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్,నక్క మహేష్ యాదవ్,జోన బోయిన పాపయ్య,మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్, అంగడాల నరసింహారావు, కాకన బోయిన నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, కనక బండి విజయలక్ష్మి, మేకల నాగేశ్వరరావు, రాయల వీరన్న, అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, దేగల ఉపేందర్, తెల్లబోయిన రమణ, సత్తి వీరబాబు, జక్కుల బ్రహ్మయ్య,మేకల అశోక్, గడ్డం శ్రీను,మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, కేతబోయిన రాంబాబు, కానబోయిన బిక్షం, చిన్నబోయిన వీరబాబు,సత్తి చిట్టిబాబు,పాటిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య,మేకల లక్ష్మీనారాయణ,బండి ఎల్లయ్య,చల్ల మల్లయ్య, సోమనబోయిన మల్లికార్జున రావు, చింతల వెంకయ్య, అరవ లాల్ కృష్ణ తదితర యాదవులు,ఇతర బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల వారు వందలాది మందిగా భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

కామేపల్లి,ఆగష్టు 14 (ప్రభాత వార్త):



రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన కామేపల్లి మండలంలో గురువారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.బల్లేపల్లి నుంచి ఇల్లెందు వైపు



వెళ్తున్న కారును పండితాపురం గ్రామ సమీపంలో డీసీఎం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కవిత, చిట్టిబాబు, విజయ, సత్యవతి, సుశీలకు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108 లో చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాద సమాచారాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎస్సై బి.సాయికుమార్,పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకొని కేసును విచారిస్తున్నారు.

## పశువుల ఆరోగ్యం పై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి

### అధిక వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పాడి పశువులు, జీవాలకు ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కామేపల్లి,ఆగష్టు 14 (ప్రభాతవార్త):

పశువుల ఆరోగ్యం పై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు గురువారం కోరారు.అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాడి పశువులు, జీవాలకు ప్రాణ నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.వరదలు,పిడుగుల వలన పశువులు, జీవాలకు ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.విద్యుత్ స్తంభాల వద్ద,చెట్ల కింద పశువులను కట్టేసి ఉంచవద్దన్నారు. ఆరుబయట ఎత్తైన ప్రదేశంలో వాటిని ఉంచాలని సూచించారు.లోతట్టు ప్రదేశాలలో ఉంచకూడదని తెలిపారు. ప్రధానంగా వాన ముసురు రోజుల్లో పశువుల ఆరోగ్య సంరక్షణకు కృషి చేయాలని కోరారు.అవి వ్యాధుల బారిన పడకుండా పశువుల శాలలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రభుత్వ పశు వైద్య సేవలను రైతులు వినియోగించుకోవాలని డాక్టర్ నాగులు కోరారు.




## మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని కలిసిన తోటకూరి శివయ్య



కామేపల్లి,ఆగష్టు 14 (ప్రభాతవార్త):

మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన తోటకూరి శివయ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.టిడిపి రాష్ట్ర నాయకులు శివయ్య ఇటీవల ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ నేపథ్యంలో మాజీ మంత్రి దామోదర్ రెడ్డిని శివయ్య సూర్యాపేట జిల్లా తుంగతుర్తి లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్,షేక్ ఫత్తే అహ్మద్,కామేపల్లి మండల సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం

కారేపల్లి ఆగష్టు 14 (ప్రభాతవార్త) :



సహకార సంఘాల పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు పట్ల కారేపల్లి సొసైటీ పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది. సొసైటీలు, డీసీసీబీల పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న క్రమంలో ఎన్నికలు జరటం సాధ్యం కాదని ప్రస్తుతం ఉన్న పాలకవర్గం పదవి కాలం మరో 6 పొడిగించిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపింది. దీనికి సంబంధించి జీవో నెం. 386ను విడుదల చేసినట్లు కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. పాలవర్గం పదవీకాలం పై సందిగ్ధత తొలగటంతో స్వాతంత్ర్యదినోత్సవంలో జాతీయ జెండా ఎగరవేయటానికి చైర్మన్లకు అడ్డంకులు తొలిగాయి.

## కాలి బాటలు తీయడం వలన రైతులకు ప్రయోజనం

కామేపల్లి,ఆగష్టు 14 (ప్రభాత వార్త):

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి గురువారం వ్యవసాయ క్షేత్ర పర్యటనలు నిర్వహించారు.రైతులు వరి నాట్లు వేస్తుండడంతో నాటు వేయు విధానంలో పాటించాల్సిన మెలకువలను రైతులకు వివరించారు.నారు తీసేట ప్పుడు లేత ఆకుపచ్చ రంగులో ఉన్న నాలుగు నుంచి ఆరు ఆకుల ఉన్న నారును నాటుకు ఉపయోగించాలని కోరారు.వానా కాలంలో చదరపు మీటర్ కు 33 కుదుళ్ళు ఉండే విధంగా నారు పెట్టుకోవాలని సూచించారు.నాటిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల చొప్పున కాలి బాటలు తీసుకోవాలని ఈ విధంగా కాలిబాటలు తీయడం వలన పైరుకు గాలి వెలుతురు బాగా సోకి చీడపీడల ఉధృతి కొంతవరకు అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. ఎరువులు,పురుగు మందులు, కలుపు మందులు వాడడానికి ఈ బాటలు అనువుగా ఉంటాయని,పైరు పరిస్థితిని గమనించడానికి ఈ బాటలు ఎంతగానో ఉపయోగపడ తాయని పేర్కొన్నారు.నారు కొసలు తుంచి నాటు పెట్టుకోవడం వలన ఏమైనా పురుగు సంబంధించిన గుడ్లు ఉన్నట్లయితే నశించిపోతా యని తెలిపారు.




# ఆల్ టైప్ రైతులకు నష్టపోయారు చెల్లించండి...

**- రాష్ట్ర ఆయిల్ పామ్ ఓఎస్‌డికి వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘం నాయకులు**

**- తొందరపడి తోటలను తొలగించవద్దు: ఓఎస్‌డి**

*సత్తుపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త :*



పామాయిల్ పంటలు సాగుచేసిన రైతులు కి ఆఫ్ టైప్ మొక్కల సమస్య వెంటాడుతుంది. సహజంగా పామాయిల్ పంట మూడేళ్లకే చేతికి రావలసిన గెలలు మూడేళ్ల దాటినప్పటికీ గెలలు రాక ఆఫ్ టైపు మొక్కలుతో దర్శనం ఇవ్వటంతో రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి తీరా ఈ మొక్కల ఆఫ్ టైప్ గారావడంతో రైతుల్లో తీరని ఆందోళన నెలకొంది. ఈ ఆఫ్ టైప్ మొక్కల సమస్యను రైతులు, మరోపక్క రైతు సంఘం నాయకులు సంబంధిత ఆయిల్ పేడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పట్టించుకోకపోవడంతో గత నాలుగు రోజుల నుంచి ఆఫ్ టైప్ మొక్కల తోటలను జెసిబి ల సహాయంతో తొలగించే కార్యక్రమంలో రైతులు నిమగ్నమయ్యారు. ఈ విషయం గత పలుమార్లు వార్త దినపత్రికలో ఈ సమస్య ఉధృతం అవుతుందని ప్రచురించటం జరిగింది. పామాయిల్ ఆఫ్ టైప్ మొక్కలు తోటలో రైతులు తొలగిస్తున్న విషయాన్ని ఆయిల్ పేడ్ ఉన్నతాధికారులు దృష్టికి వెళ్లడంతో బుధవారం రాష్ట్ర ఆయిల్ పేడ్ ప్రత్యేక



అధికారి (ఓ ఎస్ డి ) అడపా కిరణ్, ఖమ్మం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ జిల్లా పామాయిల్ అధికారి శంకర్ లు సత్తుపల్లి పామాయిల్ డి వో కార్యాలయంలో బాధిత పామాయిల్ రైతులు, రైతు సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆఫ్ టైప్ మొక్కల వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని, నష్టపోయిన రైతులకు ఆయిల్ పేడ్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ గ్రోయర్ సొసైటీ సంఘంఅధ్యక్షులు తుంబూరు మహేష్ రెడ్డి, చెలికాని సూరిబాబు,చక్రధర్ రెడ్డి, పుచ్చకాయల సోమిరెడ్డి గిరిజన నాయకులుకారం శ్రీరాములు పైఅధికారులను కోరారు. ఆఫ్ టైప్ మొక్కల వల్ల నష్టపోయిన రైతులకు తిరిగి కొత్తగా మొక్కలు ఇస్తామని, వాటి స్థానంలో మరల నాటుకోవచ్చని, తొందరపడి తోటలోని మొక్కలను తొలగించవద్దని ఐఐఓపిఆర్ శాస్త్రవేత్తల నివేదిక వచ్చేంతవరకు వేచి ఉండమని రైతులను రైతు సంఘం నాయకులను ఓఎస్డి అడపా కిరణ్, జిల్లా ఆర్టికల్చర్ అధికారి మధుసూదన పామాయిల్ డివో శంకర్ లు కోరారు. పామాయిల్ తోటలు లక్షల రూపాయలు పెట్టి సాగు చేసుకుంటే తీరా ఆఫ్ టైప్ మొక్కలు రావడంతో రైతులు ఆర్థికంగా కృంగిపోతున్నారని, అట్టి వారందరికీ ఆయిల్ పెడ్, ప్రభుత్వం, నష్టపరిహారం చెల్లించాలని లిఖిత పూర్వకంగా పైఅధికారులకు రైతు సంఘం నాయకులు వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు రైతు సంఘం నాయకులకు తెలిపారు. ఈ సమావేశంలో బాలరాజు మురళి పలువురు రైతులు హాజరైనవారిలో ఉన్నారు.

# ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జీఎం ఆఫీస్ ముట్టడి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 14 :** సింగరేణి కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న పలురకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గురువారం ఏరియా జీఎం కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ త్యాగరాజన్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులు అనేకసమస్యలతో సతమతమవుతున్నారని, అన్నిరకాల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్నిసమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేకమార్లు యాజమాన్యానికి వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం పలుడిమాండ్లతో



కూడిన వినతిపత్రాన్ని ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, కృష్ణ, గట్టయ్య యాదవ్, అబ్దుల్‌రవూఫ్, జయరాజు, జీవరత్నం, రామారావు, శ్రీను, మల్లిఖార్జున్, మల్లేష్‌యాదవ్, వర్మ, గొప్ప సుధాకర్, గిరినాయక్, రామకృష్ణ, రాము, నాగయ్య, గోపియాదవ్, శంకరాచారి, సదానందం, సమయ్య, ప్రతాప్‌రెడ్డి, అనిల్‌యాదవ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యా సంస్థల డైరెక్టర్ సోమరౌత్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్రాంతి విద్యా సంస్థల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కృష్ణాష్టమి వేడుకలు అనేది భారతదేశ సంస్క ృతి సాంప్రదాయాలు నేటితరం తెలుసుకోవలసినటువటి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు నని మంచి చెడుల విచక్షణము ,ధర్మానికి అధర్మానికి మధ్య గల భేదాలను తెలుసుకోవటానికి జీవన సాఫల్యం అంతరార్ధాన్ని గ్రహించడానికి శ్రీకృష్ణుని యొక్క జీవన విధానం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. లోకం తీరుతెన్నులు జీవన సత్యాలు వంటి అనేకమైన సాంఘిక జీవనాన్ని గూర్చి శ్రీకృష్ణుని జీవితం స్పష్టంగా తెలియజేస్తుందని అన్నారు . ఈ వేడుకలలో విద్యార్థులు వివిధ సాంప్రదాయ వేషధారణలో



అలరించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గోకులం వేడుకలలో శ్రీకృష్ణ గోపికల వేషధారులై విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప మరియు ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సాంబలక్ష్మి మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తల్లాడలో వాహనాల తనిఖీ

**- రూ.70 వేలు చలానాలు రికవరీ**

*తల్లాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త:*



తల్లాడలో పోలీస్‌లు వాహనాల తనిఖీ చేసి, పెండింగ్‌లో ఉన్న రూ. 70 వేల చలనాలను రికవరీ చేశారు. ఎస్సై వెంకట కృష్ణ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పేరుకుపోయిన చలానాలను వాహన యజమానుల నుండి చలానాలు కట్టించారు.

# మంగతాయారుకు నివాళులర్పించిన పసుమర్తి చందర్ రావు

*కల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త:*

కల్లూరు మున్సిపాలిటీ కు చెందిన డాక్టర్ సోమ లింగారెడ్డి హాస్పిటల్ రోడ్డు నందు గంగుల మురళి సతీమణి కీ.శే. గంగుల మంగతాయారు ఇటీవల మరణించగా గురువారం వారి దశదిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ జడ్పిటిసి షేక్ యాకోబ్ అలీ, మాజీ ఎంపిటిసి దామల రాజు, కుసునూరు బాల నాగేశ్వరరావు, ఉబ్బన దేవదాసు, ఉబ్బన రాంబాబు, కుంచాల గురవయ్య, కనకపూడి జయరాజు,వలసాల నరేంద్ర బాబు,బొల్లం ఉపేందర్ గౌడ్, గుమ్మడిదల ప్రవీణ్, కొత్తపల్లి వీరేంద్ర, ఖమ్మంపాటి నాగరాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

# ఉద్యోగులు సెలవులు పెట్టరాదు


*కల్లూరు, ఆగస్టు 14, ప్రభాతవార్త:*



రాగల మూడు రోజులు పాటు స్థానికంగా ఉన్న ఉద్యోగులు సెలవులు పెట్టరాదని ఎంపీడీవో ఆదేశాలు ఇచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన ఉద్యోగులతో ఎంపీడీవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఒకవేళ అకస్మాత్తుగా సెలవు తీసుకుంటే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# భారీ కణితి తొలగింపు

*పెనుబల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని టేకులపల్లికు చెందిన 40 సంవత్సరాల మహిళకు వీపు లో ఉన్న పెద్ద కొవ్వు గడ్డ (లైపోమా)ను శస్త్ర చికిత్స చేసి తొలగించారు పెనుబల్లి వైద్యశాల వైద్యులు డా వరుణ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కొవ్వు గడ్డలు సాధారణం గా వయసు మీద పడే కొద్దీ వస్తుంటాయని, నొప్పి ఉండవని, చాలా వరకు చిన్న సైజు లోనే ఉంటాయని, వీటితో భయపడాల్సిన అవసరం లేదని, ఇవి క్యాన్సర్ గా మారే అవకాశాలు ఉండవని చెప్పారు. అనంతరం రోగి, రోగి బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# ఆశీర్వదించిన తుమ్మల

*తల్లాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త:*



తల్లాడ సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు కుమారువి వివాహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ఆశీర్వదించారు. స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, కాపా సుధాకర్, కొండబాల కోటేశ్వరరావు, మారెళ్ళ లక్ష్మణరావు, జక్కంపూడి కిషోర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దీవెల కృష్ణయ్య, పగడాల లచ్చిరెడ్డి, తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ తదితరులు ఆశీర్వదించారు.




# నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**కూసుమంచి, ఆగస్టు14 (ప్రభాతవార్త) :** అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత మండల అధికారులకు సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం, కూసుమంచి, పాలేరు తదితర గ్రామాలలో డీఎల్



పీవో రాంబాబు, ఎంపీడీవో రాంచంద్రరావుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నరసింహులగూడెం గ్రామంలో జరుగుతున్నపారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి పాపాకు పలు సూచనలు చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గతంలో వచ్చిన వరదలను గమనంలో ఉంచుకుని లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. భారీ వర్షాలు, జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో మిగతా శాఖల



అధికారులతో సమన్వయం చేసుకుని ఎక్కడా నష్టంజరగకుండా చూడాలన్నారు. గ్రామంలో పారిశుధ్యం ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎంపీడీవో రాంచంద్రరావుకు సూచించారు. అనంతరం కూసుమంచి గ్రామ గంగాదేవి చెరువు అలుగు పారుతుండగా కిష్టాపురం గ్రామానికి రాకపోకలు నిలిచిపోగా అలుగు ప్రదేశాన్ని పరిశీలించారు. వరద ప్రవాహంలోకి ఎవరినీ అనుమతించవద్దన్నారు. అనంతరం పాలేరు రిజర్వాయర్ కు కొనసాగుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించి, నీటిపారుదల శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించడంతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. చేపలవేటకని స్థానిక ప్రజలు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లవద్దని మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంచంద్రరావు మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయో ఆ ఏరియాలలో సిబ్బందిని ముందస్తుగా అప్రమత్తం చేశామని, ప్రజలకు అవగాహన కల్పించి, రాకపోకలు సాగించకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. డీఎల్పీవో రాంబాబు మాట్లాడుతూ పారిశుధ్యం విషయంలో రాజీ పడొద్దని, వర్షాలకు




జనాలను అప్రమత్తం చేయాలని సూచించారు. మంచినీరు సరఫరా, బ్లీచింగ్, ఫీమోఫాస్ పిచికారీ లాంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీవో ఆశాలత, డీఎల్పీవో రాంబాబు, ఎంపీడీవో రాంచంద్రరావు, కూసుమంచి గ్రామ కార్యదర్శి నీరజ, పాలేరు కార్యదర్శి హరీష్, నర్సింహులగూడెం గ్రామ కార్యదర్శి పాపాతో పాటు జుజ్జుల్రావుపేట గ్రామ కార్యదర్శి రవిశంకర్, లస్కర్లు అజయ్, వెంకన్నతదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఎవరిని వరించును??..

**ఎన్నికల ముందే పార్టీలో చేరిన వారికా.?..**

**పార్టీ కోసం అహర్నలు కష్టపడ్డ పాత కాంగ్రెస్ నాయకులకా.?..**

**తిరుమలాయపాలెం, ఆగస్టు 14(ప్రభాత వార్త)**

తిరుమయలాపాలెం మండలంలో గత కొన్ని నెలలుగా ఎవరి నోట విన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు పదవి ఎవరిని వరించును అనే చర్చ జోరుగా!!వినపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల ముందే మండల పార్టీ అధ్యక్షులను నిర్ణయించాలని చూసినప్పటికీ కొత్త కాంగ్రెస్, పాత ఫ్యామిలీ అనే అనే విభేదాలతో కొత్త వర్గాలు ఏర్పడి జరగబోయే స్థానిక ఎన్నికలపై అధ్యక్ష పదవి ప్రభావం చూపిస్తుందేమోనన్న ముందు జాగ్రత్తతో ప్రస్తుతానికి అధ్యక్షుడు ఎన్నిక నిర్ణయాన్ని వాయిదా వేసినప్పటికీ ఆ తర్వాత నైనా ఆ పదవి ఎవరికి దక్కుతుందో నన్న చర్చ ఎప్పటికీ ఆ నోట ఈ నోట వినపడుతూనే ఉంది.కాంగ్రెస్ పార్టీ మండల కమిటీల్లో గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని మండలంతో పాటు!!!గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న సీనియర్లకు అవకాశం కల్పించాలని, తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నట్టు తెలుస్తుంది. గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో



ఉన్నపటికీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యం చెడిపోకుండా కాంగ్రెస్ పార్టీ కోసం మూడు రంగుల జెండా పట్టుకుని ముందుకు సాగారు. అలాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వకుండా నిన్న కాక మొన్న కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి అధ్యక్ష పదవి ఇవ్వడం కరెక్ట్ కాదని గుసగుసలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ.. గత పాలకుల చేతుల్లో ఎన్నో అవమానాలు ఎదుర్కొని కష్టనష్టాలకు ఎదురీది పనిచేసిన వారికే పదవులు కట్టబెట్టాలని మండలంలో చర్చలు నడుస్తున్నట్టుగా తెలుస్తుంది. శాసనసభ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుండి శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అహర్నిశలు కష్టపడి 56,650 వేల పైచిలుకు మెజార్టీ రాక కోసం ఎంతో కృషి చేశారని కొందరు సీనియర్ నాయకులు తెలుపుతున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారికి అందేలా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంతో కృషి చేస్తున్నారని కూడా వారు తెలుపుతున్నట్టు తెలుస్తుంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి పార్టీ కోసం కష్టపడ్డ పాత కాంగ్రెస్ నాయకులకు కాకుండా, ఎన్నికల ముందే పార్టీలో చేరి పదవుల కోసం పాకులాడే వారికి పదవులను కట్టబెడితే సీనియర్లు ఊరుకునే పరిస్థితి లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్లను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించాలని, పాత కాంగ్రెస్ నాయకులతో పాటు యువ నాయకులు కోరుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా కూడా పది సంవత్సరాలు ఎన్నో అవమానాలు ఎదుర్కొని పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులకే మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు మండల ప్రజలు కూడా భావిస్తున్నట్టు తెలుస్తుంది. అందరూ ఆత్రుతగా ఎదురుచూసే, పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు కోరుకునే ఆ అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందో చూడాలి మరి.

# జీళ్లచెరువులో ముమ్మరంగా పారిశుధ్య పనులు

**కూసుమంచి, ఆగస్టు 14 (ప్రభాతవార్త) :** కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. గత నాలుగు రోజులుగా విరామం లేకుండా వస్తున్న వర్షాలకు గ్రామంలోని అన్ని వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండగా వాటిని తొలగిస్తున్నారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. దోమల నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు. డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటే వాటిని పరిశీలించి నీటిని తొలగిస్తున్నారు. స్థలం ఒనర్లను పిలిపించి నీటిని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెండ్ర అంజయ్య, అయితగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దండి సురేష్



**నేలకొండపల్లి, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** భైరవునిపల్లి గ్రామంకు చెందిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుంచం భిక్షం,రాంబాయి దంపతుల కుమార్తె వివాహ వేడుకలకు గురువారం హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నూతన వధూవరులు మోనిక, సాయికిరణ్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బానుప్రసాద్, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కౌన్సిల్ సభ్యులు పాలపాటి అశోక్, ఆలేటి మహేష్, చిర్ర ప్రసాద్, పొలంపల్లి నారాయణ, గ్రామ కార్యదర్శులు బాలిన కృష్ణంరాజు, భద్రజి వెంకటేశ్వర్లు, బాలెబోయిన వెంకన్న, ముత్యాల వేంకటేశ్వర్లు, బొల్లం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది నుంచి పత్రిక రంగంలో నూతన వరవడి సృష్టిస్తున్న "వార్త"

**తిరుమలాయపాలెం, ఆగస్టు 14(ప్రభాత వార్త)**



సమాజంలో కొన్ని పత్రికలకే పరిమితమైన పత్రిక రంగంలో నూతన వరవడితో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా సంచలన కథనాలు రాస్తూ ప్రజలకు అత్యంత చేరువైన వార్త దినపత్రికకు నేటికీ 29 సంవత్సరాలు పూర్తి చేసుకొని, ఆది నుండి ఇప్పటివరకు వార్తల ప్రచురించడంలో ప్రజా సమస్యలపై రాజీ పడకుండా ప్రభుత్వాన్ని మేలుకొలుపుతూ.. ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసెళ్తూ పరిష్కరిస్తున్న వార్త తెలుగు దినపత్రిక 28 వసంతాలు పూర్తిచేసుకుని!!!29 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఏలువారిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దేవరం దేవేందర్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ముందుముందు ప్రజా సమస్యలపై వార్తను ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా ప్రతినిధుల, అధికారుల కు మండల సమస్యలను తెలియజేస్తూ పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై నాగరాజు

**కూసుమంచి, ఆగస్టు 14 (ప్రభాతవార్త) :** రాబోయే రెండు, మూడు రోజుల భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కూసుమంచి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి ఎస్సై నాగరాజు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా 24 గంటలు అధికారులు, పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రకటనలో తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొంగిపొర్లనున్న వాగులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పురాతన కట్టడాలు లేదా పురాతనమైన ఇండ్లు పురాతనమైన గోడలు ఉన్నట్లయితే వర్షతాకిడికి నాని కింద పడే అవకాశాలు ఉన్నాయి, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100 ( లేదా), పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్:+91 87126 59133,( లేదా) సంబంధిత పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# సుందర ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## ఖమ్మం 36వ డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 14 ప్రభాతవార్త**

సుందర ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని, ప్రస్తుతం సుందర ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.రోడ్ల వెడల్పు చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని, ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు.ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. నగర అభివృద్ధి ఆకాంక్షి ంచే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 21న మండలానికి సీఎం రాక..?

## ఎమ్మెల్యే జారే

## ఇందిరమ్మ ఇండ్లు సీఎం చేతులు మీదుగా ప్రారంభం

## సీఎం బహిరంగ సభ వేదిక స్థలమును గుర్తింపు



**చంద్రుగొండ, ప్రభాతవార్త**

ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నట్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గురువారం విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు సీఎం రాక కోసం అధికారులు ఉరుకులు పరుగులు పెడుతూ బుధవారం ఉదయాన్నే మండలానికి జిల్లా కలెక్టర్ పర్యటించి బెండల పాడు గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించినారు....మధ్యాహ్నం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జిల్లా ఎస్పీ రోహిత్ రాజా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు మరియు మండల అధికార పార్టీ నాయకులు, అధికారులు బెండలపాడు గ్రామాలోఉన్న ఇందిరమ్మ ఇండ్లను పురోగతిని పరిశీలించి పూర్తయిన ఇండ్లను సీఎం చేతుల మీదుగా ప్రారంభించే అందుకు ఆ ఇండ్లను ఎంపిక చేసి పరిశీలించినారు అనంతరం సీఎం బహిరంగ సభ వేదిక ను బెండలపాడు గ్రామ శివారు బ్యాంబో వద్ద స్థలం పరిశీలించగా చుట్టూ ఫారెస్ట్ కావడంతో లాండ్ ఆర్డర్ కు ఇబ్బంది. అనుకూలంగా లేనందున మండల హెడ్ క్వార్టర్ లో మార్కెట్ యాడ్ గోడౌను పరిశీలించిగా అక్కడ కూడా అనుకూలంగా లేనందు జాతీయ రహదారి వెంట దామరచర్ల గ్రామ శివారు ఓ రైతు స్థలమును పరిశీలించి ఈ స్థలం అన్ని రకాల అనుకూలం గా ఉన్నందున ఈ స్థలం సీఎం బహిరంగ సభ వేదిక కు అన్ని రకాల బాగుంటుంది అంటూ అధికారులు నాయకులు చర్చించుకుని ఆ స్థలమును ఎంపిక చేసి రేపటి నుండి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించినారు హెలికాప్టర్ దిగేందుకు స్థలమును త్వరలోనే పరిశీలిస్తామన్నారు వీలైనంతవరకు బెండలపాడు గ్రామం లోని ఎంపిక చేయడం వలన సీఎం ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి సభా వేదిక వద్దకు రావడానికి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అనుకూలంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు లాండ్ ఆర్డర్ కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు సీఎం ప్రోగ్రాం అఫీషియల్ గా మాకు వస్తే బెండలపాడు గ్రామాన్ని అంతా మా ఆధీనంలో ఉంచుకొని మూడంచెల గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా అందులో పైలెట్ ప్రాజెక్టు కింద అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండల పాడు గ్రామాన్ని ఎంపిక చేసి. 312 ఇండ్లు లబ్ధిదారులకు మంజూరు చేయగా అందులో



310 ఇండ్లు పనులు ప్రారంభించగా ఇప్పటికే 50 ఇండ్లు స్లాబులేసి దాదాపు పనులన్నీ పూర్తి చేయడంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో బెండలపాడు నిలిచింది అన్నారు దీంతో ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా వచ్చి ఆయన చేతుల మీదుగా ఇందిరఇ్మండ్లను ప్రారంభించి నునట్లు తెలిపారుతెలంగాణలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసి అశ్వరావుపేట నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చిన బెండలపాడు ఇందిరమ్మ లబ్ధిదారులు అందరికీ రుణపడి ఉంటా అన్నారు



# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు లొంగుబాటు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 14 - ప్రభాతవార్త:**

నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు దళ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎదుట లొంగిపోయారు. జిల్లా పోలీసులు, 81 బెటాలియన్, 141 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ పజ్రల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకొని నక్స లిజాన్ని విడనాడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గురువారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది నుంచి ఇప్పటి వరకు వీరితో కలిపి 306 మంది మావోయిస్టు దళ సభ్యులు వివిధ హోదాల్లో డీవీసీఎంలు 4, ఏసీఎంలు 20, పీఎంలు 39, మిలీషియా సభ్యులు 110, ఆర్‌పీసీ మెంబర్లు 35, డీఏకేఎస్, కేఏఎంఎస్‌లు 47, సీఎన్ఎం మెంబర్లు 30, జీఆర్‌డీ మెంబర్లు 21 మంది జనజీవన స్రవంతిలో కలిసి తగిన పునరావాస సౌకర్యాలను పొందడం జరిగిందని అన్నారు. క్షీణ దశలో ఉన్న మావోయిస్టు పార్టీ భవిష్యత్తును చూసి కిందిస్థాయి క్యాడర్లు పై స్థాయి క్యాడర్ల ఆదేశాలను వ్యతిరేకించి రహస్య ఉద్యమ జీవితం నుంచి బయటకు వచ్చి తమ తమ గ్రామాలకు వెళ్లి కుటుంబాలతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నారని, అందులో భాగంగానే ఈ ఏడాది ఇప్పటి వరకు 306 మంది సాయుధ దళ సభ్యులు కేవలం ఒక్క భద్రాద్రి జిల్లాలోనే జనజీవన స్రవంతిలో కలిసి తమ కుటుంబాలతో శాంతియుత జీవనం గడుపుతున్నారన్నారు. లొంగిపోయిన వారికి తక్షణ సాయం కింద ప్రతీ ఒక్కరికి రూ.25 వేల చొప్పున రూ.1.50 లక్షలు ఇవ్వడం జరిగిందని, తదుపరి వారి ర్యాంకుల వారీగా మిగతా నగదును, ఆధార్ కార్డులు, బ్యాంకు అకౌంట్లు వచ్చిన తర్వాత వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. లొంగిపోయిన వారిలో కుంట ఏరియా కమిటీ కిష్టారం పోలీస్ స్టేషన్ పాములూరు గ్రామానికి చెందిన మడకం లక్మీ, సుస్మాజిల్లాకు చెందిన సోడి భీమీ, బీజాపూర్ జిల్లా పామేడు పీఎస్‌కు చెందిన సోడి రాజీ, మడివి సోనా, మడివి భీమా, మడకం భీమయ్యలు ఉన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు మౌలిక వసతులు కల్పించాలని నిరసన

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 14 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల ఇల్లందు బంగ్లోస్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద షెడ్డును, బాత్రూం సౌకర్యాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు గురువారం నాడు ధర్నా చేసి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్‌లు మాట్లాడుతూ సింగరేణిలో అత్యున్నతస్థాయి అధికారులు ఉండే ఇల్లందు బంగ్లోస్ వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస సౌకర్యాలను కల్పించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో గత ఐదు, ఆరు నెలల క్రితమే రిప్రజెంటేషన్ చేసి అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎండాకాలం, చలికాలం, మరియు వర్షాకాలంలో సైతం ఉదయం పూట డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద సరైన సౌకర్యాలు లేక కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్పొరేట్ సివిల్ అధికారులు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్, వై రాజు, చుక్కయ్య,ఆదిలక్ష్మి, మణెమ్మ,రాజేష్,విజయ్, వెంకటేశ్వర్లు,రాము, ధనలక్ష్మి,రోజా,రాజేశ్వరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.